# జనం రిపోర్టర్

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.






సంపుటి : 01 సంచిక : 159 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 02 - అక్టోంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# పవన్ కల్యాణ్‌కి మోకాళ్ల నొప్పి..
# మెట్లపైనే విశ్రాంతి



తిరుమల, అక్టోబర్ 01: ప్రాయశ్చిత దీక్ష విరమించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం తిరుమలకు బయలుదేరారు. అలిపిరి మెట్ల మార్గం ద్వారా నరసింహ స్వామి దేవాలయం వద్దకు ఆయన చేరుకున్నారు. కాలు నొప్పి కారణంగా పవన్ కళ్యాణ్ మెట్లు ఎక్కేందుకు తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీంతో ఆయన కొంత సేపు మెట్ల మీదే విశ్రాంతి తీసుకున్నారు.

పవన్ కల్యాణ్‌పై అంజనమ్మ కీలక వ్యాఖ్యలు.. వీడియో వైరల్

వేగంగా మెట్లు ఎక్కడం వల్ల పవన్‌కు తీవ్ర మోకాళ్ల నొప్పి వచ్చినట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ విషయం తెలుకున్న స్విమ్స్‌కు చెందిన ఫిజియోథెరఫిస్ట్.. పవన్ కల్యాణ్ వద్దకు చేరుకునేందుకు బయలుదేరారు. మరో గంటలో పవన్ కల్యాణ్ తిరుమల చేరుకునే అవకాశముందని సమాచారం. ఈ రాత్రికి పవన్ కల్యాణ్ తిరుమల చేరుకోనున్నారు. రేపు ఉదయం తిరుమల వెంకన్నను ఆయన దర్శించుకోనున్నారు.

లులు గ్రూప్ ప్రతినిధులు కలిస్తే ఇంత హడావిడా..

2024: శరన్నవ రాత్రులు.. అమ్మవారి అలంకారాలు.. నైవేద్యం

గత వైఎస్ జగన్ ప్రభుత్వ హాయంలో తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) చంద్రబాబు ప్రభుత్వం నియమించింది. ఈ సిట్ శనివారం నుంచి తన దర్యాప్తును ప్రారంభించింది. అయితే కలియుగ దైవం శ్రీవెంటేశ్వరని సన్నిధిలో తయారైన ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించడంపై పవన్ కల్యాణ్ తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు.

మళ్లీ ఆందోళన బాట పట్టిన జూనియర్ డాక్టర్లు

**గోరింటాకు వల్ల ఇన్నీ లాభాలున్నాయా..**

ఈ నేపథ్యంలో ఆయన ప్రాయశ్చిత దీక్షను చేపట్టారు. అందులోభాగంగా విజయవాడలోకి ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవాలయం మెట్లను పవన్ కల్యాణ్ స్వయంగా శుభ్రం చేసిన సంగతి తెలిసిందే. అనంతరం పవన్ కల్యాణ్ తిరుపతికి చేరుకున్నా. అక్కడి నుంచి అలిపిరి మెట్ల ద్వారా తిరుమలకు ఆయన పయనమయ్యారు. రేపు పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత దీక్షను విరమించనున్నారు.

## హైడ్రా, మూసీ ప్రాజెక్టులపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన




- వాయువు అందించడమే మూసీ ప్రాజెక్ట్, హైడ్రా లక్ష్యాలని చెప్పారు.
- బీఆర్ఎస్ నేతలు వారు తీసుకున్న నిర్ణయాలను మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.
- "బీఆర్ఎస్ హయంలోనే ఆక్రమణలు, అక్రమ కట్టడాలు ఎన్ని ఉన్నాయో తేల్చాలని చెప్పారు.

హైదరాబాద్: హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ కోసం చేపడుతున్న మార్కింగ్ ప్రక్రియపై బాధితులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న

## కొత్త మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైంది.




11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాప్‌లకు లాటరీలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

ప్రీమియర్ షాపులకు ఫీజును రూ.1 కోటిగా నిశాంత్ కుమార్ నిర్ధారించారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదలైందని చెప్పారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైంది. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ వివరాలు ప్రకటించారు. నేటి (మంగళవారం) నుంచి 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు

## మోడీ కలల ప్రాజెక్ట్ "బుల్లెట్ రైలు"కు.. జపాన్ అడ్డంకి!




- అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి జపాన్,
- 2027లో ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు నడపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- మొత్తం బడ్జెట్ రూ.1.08 లక్షల కోట్లు కాగా అందులో ఇప్పటికే రూ.60,372 కోట్లు ఖర్చు

ఢిల్లీ:ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలల ప్రాజెక్టుకు చిక్కులు తప్పేలా కనిపిస్తున్నాయి. ముంబై అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి

## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది




- అరచేతిలో వైకుంఠ చూపిస్తోందని అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.
- అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని ఎద్దేవా చేశారు.
- ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు.
- కౌలు రైతులకు రూ.15 వేలు భరోసా అన్నారని, కానీ నెరవేర్చలేదని చెప్పారు.

ఢిల్లీ: కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠ చూపిస్తోందని అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు.

## రూ.2.80 కోట్ల విలువ చేసే గంజాయి దగ్ధం



ఖమ్మం : గంజాయి కట్టడికి అధికారులు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎక్కడి కక్కడ తనిఖీలు చేస్తూ గంజాయిని సీజ్ చేస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో భారీగా గంజాయిని ఎక్సైజ్ అధికారులు దగ్ధం చేశారు. వివరాల్లోవెళ్తే .. జిల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దగ్ధం చేశారు. ఎవరైనా గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువత గంజాయి వంటి అన్ని రకాల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు, భక్తులకు పండగే పండగ




ఈనెల మూడో తేదీ నుండి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా

తిరుమలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేశారు.

తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ నెయ్యి వివాదం చెలరేగిన సమయంలో

## కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం




కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు.

ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ గుర్తిండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు.

మిగతా..2లో

# 'ప్రాయశ్చిత్త దీక్ష లడ్డూ కోసం కాదు'..

- లడ్డూ వ్యవహారంపై మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు
- నెయ్యి తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదంటోన్న వైసీపీ నాయకుల వాదనలు
- నెయ్యి కల్తీపై అందిన ల్యాబొరేటరీ నివేదికల్లో పొందుపరిచిన తేదీల్లో కొంత గందరగోళం ఉందని జడ్జీలు

అమరావతి: తిరుమల లడ్డూ వ్యవహారంపై మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష కేవలం లడ్డూ కల్తీ కోసం కాదని..

**శాశ్వత పరిష్కారం కోసం అని వెల్లడించారు.**




ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వివాదంపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత కొన్ని రోజులుగా లడ్డూ తయారీ కోసం వినియోగించే నెయ్యి తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదంటోన్న వైసీపీ నాయకుల వాదనలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో తిరుమలకు చేరుకుంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరో ఈ వివాదంపై స్పందించారు. తిరుమల లడ్డూ వివాదంలో ఉన్న సమాచారాన్ని మాత్రమే

## ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్




త్వరలోనే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని

రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియ

# త్వరలో ఏపీ వ్యాప్తంగా కూల్చివేతలు..

- సీఎం పర్యటన కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.
- రాష్ట్రమంతా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.
- రాష్ట్రమంతా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.




రేపు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు మచిలీపట్నం వస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నేషనల్ లా కాలేజీ, డంపింగ్ యార్డ్, టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. సీఎం పర్యటన కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అమృత్ పథకానికి మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించకపోవడంతో మంచినీటి కుళాయి కనెక్షన్లు నిలిచిపోయాయని మంత్రి ఆరోపించారు. త్వరలోనే రాష్ట్రమంతా ఇంటింటికీ రక్షిత నీరు అందించేలా కుళాయి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛ భారత్ కింద కేంద్రం 2290 కోట్లు మంజూరు చేస్తే గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

# శాశ్వతంగా ఇంటి వద్దకే పెన్షన్ డబ్బులు

కూటమి ప్రభుత్వం కూడా ఇంటింటికి పింఛన్ల పంపిణీ

2లో

జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేశారంటూ ఫైర్ అయ్యారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్‌ను రూ.4 వేలకు పెంచామని గుర్తు చేశారు.



అమరావతి: కర్నూలు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేశారంటూ ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం కూడా ఇంటింటికి పింఛన్ల పంపిణీనిర కార్యక్రమాన్ని శాశ్వతంగా కొనసాగిస్తుందని

మిగతా..2లో

## 'ప్రాయశ్చిత్త దీక్ష లడ్డూ కోసం కాదు'..

### మొదటి పేజీ తరువాయి

సీఎం చంద్రబాబు తెలిపారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎక్కడా చెప్పలేదని పవన్ కళ్యాణ్ తెలిపారు. విచారణ జరుగుతున్న సమయంలో తమకు అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే న్యాయమూర్తులు అలా చెప్పి ఉంటారని తాను అనుకుంటున్నట్లు వివరించారు. నెయ్యి కల్తీపై అందిన ల్యాబొరేటరీ నివేదికల్లో పొందుపరిచిన తేదీల్లో కొంత గందరగోళం ఉందని జడ్జీలు చెప్పారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వాటిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ఒక్క ప్రసాదం విషయంలోనే కాకుండా గత అయిదు సంవత్సరాల్లో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయో వాటన్నింటిపైనా తాము ముందుకే వెళ్తామన్నారు. ప్రాయశ్చిత్త దీక్ష లడ్డూ కల్తీ విషయంలో మాత్రమే కాదని, కొన్నేళ్లుగా 219 ఆలయాలను ధ్వంసం చేశారు. దాని శాశ్వత పరిష్కారం కోసమే ఈ దీక్ష చేపట్టినట్లు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## ఏపీలో కానిస్టేబుల్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్

### మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే కానిస్టేబుల్ నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని హోంశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇవాళ (మంగళవారం) ప్రకటించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. రకరకాల కారణాలతో నిలిచిన ఎంపిక ప్రక్రియకు కూటమి ప్రభుత్వ చొరవతో మోక్షం లభించనుందని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టడంపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని చెప్పారు.

### 5 నెలల్లో పూర్తి

6,100 పోస్టుల భర్తీకి సంబంధించిన శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలను 5 నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి స్పష్టంగా ప్రకటించారు. 2022లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు 4,59,182 మంది హాజరుకాగా అందులో 95,209 మంది తదుపరి దశకు ఎంపికయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పలు ఇతర కారణాలతో పరీక్షలు వాయిదాపడ్డాయి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్ (సివిల్)-3580, కానిస్టేబుల్ -2520 పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ వాయిదా పడింది. కాగా ప్రిలిమినరీ రాత పరీక్షకు మొత్తం 3,622 మంది హోంగార్డులు హాజరవగా వారిలో 382 మంది మాత్రమే అర్హత సాధించారు. అర్హత సాధించినవారిలో 100 మంది హోంగార్డులు హైకోర్టులో 14 రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. హోంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని, తద్వారా హోంగార్డుల కోటాలో ప్రత్యేక మెరిట్ జాబితాను ప్రకటించాలని కోర్టును కోరారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఆ వంద మంది హోంగార్డులను తదుపరి దశకు అనుమతించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి రిక్రూట్‌మెంట్ ప్రక్రియను గత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా నిలిపివేసింది.

## కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం

### మొదటి పేజీ తరువాయి

పల్వల్: కులమతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ఐక్యతను విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్వల్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. కుల రాజకీయాలు, అవినీతి, రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. 'ఒక సామాన్య కార్యకర్తగా చాలాకాలంగా హర్యానా రాజకీయాలను ఆమూలాగ్రంగా నేను గమనించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను కలుసుకునే అవకాశం ఇటీవల నాకు కలిగింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఇదే నా చివరి ర్యాలీ. అయితే ఇది ఒక ప్రత్యేకమైన ర్యాలీగా ఎప్పటికీ గుర్తిండిపోయేలా మీరు చేశారు" అని మోదీ అన్నారు.

### మాజీ డిప్యూటీ సీఎం కాన్వాయ్‌పై దాడి

కాంగ్రెస్ పార్టీ రామమందిర నిర్మాణానికి అడ్డుపడిందని, జమ్మూకశ్మీర్‌లో సంపూర్ణంగా రాజ్యాంగాన్ని అమలు కానీయలేదని, అసెంబ్లీల్లో, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ పాటించలేదని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించలేదని, కేవలం సొంత కుటుంబం కోసమే పనిచేసిందని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నో పాపాలు చేసినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే కలలు కంటోందని అన్నారు. కులతత్వాన్ని ప్రచారం చేస్తూ దేశభక్తిని అణగదొక్కాలని కాంగ్రెస్ చూస్తోందన్నారు. దేశభక్తుల ఐక్యతను దెబ్బతీయాలనుకుంటోందని ఆరోపించారు. హర్యానా ప్రజలు సమైక్యంగా నిలిచి అభివృద్ధికే ఓటు వేయాలని కోరారు. దేశాన్ని ప్రేమించే వారంతా ఐక్యంగా ఉంటామని హర్యానా ప్రజలు ప్రతిన పూనాలన్నారు.

## హైడ్రా, మూసీ ప్రాజెక్టులపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన

### మొదటి పేజీ తరువాయి

మంత్రి శ్రీధర్ బాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. శుభ్రమైన నీరు. వాయువు అందించడమే మూసీ ప్రాజెక్ట్, హైడ్రా లక్ష్యాలని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు వారు తీసుకున్న నిర్ణయాలను మరిచిపోయి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2017లో బీఆర్ఎస్ హయాంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యిందని ఆయన ప్రస్తావించారు. కాలుష్య నివారణకు, రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని 2017 కార్పొరేషన్ ఏర్పాటు చేశారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. "బీఆర్ఎస్ హయంలోనే ఆక్రమణలు, అక్రమ కట్టడాలు ఎన్ని ఉన్నాయో తేల్చాలని చెప్పారు. బఫర్ జోన్ బౌండరీలు నిర్ధారణ చేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్నవారిని పంపించాలని తీర్మానించారు. 2020లో కేటీఆర్ మంత్రిగా ఉండగా బఫర్ జోన్ నిర్ధారించి ఇళ్లు కూల్చాలని నిర్ణయించారు. 2021లో మరో మీటింగ్ పెట్టి అక్రమ కట్టడాలు కూల్చాలని ఆదేశించారు. 2022లో మరో మీటింగ్ పెట్టి నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని చెప్పారు" అని పేర్కొన్నారు. "మూసీకి రెండు వైపులా 55 మీటర్లు రోడ్లు వేయాలని, 50 మీటర్లు బఫర్ జోన్‌గా గుర్తించాలని 2016లోనే జీవో 7 తీసుకొచ్చారు. యుద్ద ప్రాతిపదికన ఇళ్లు కూల్చాలని చెప్పారు. లక్షా 50 వేల క్యూసెక్కుల కంటే ఒక్క క్యూసెక్కు ఎక్కువ వచ్చినా ప్రాణ నష్టం జరుగుతుందని 2019లో ఓ సర్వే తేల్చింది. ఆనాడు మీరు ఆలోచన చేస్తే మంచిది. ఈ రోజు మేము మంచి నీరు, గాలి ఇవ్వాలనుకోవడం తప్పా?. మంచి ఆలోచనతో పని చేపడుతున్నాం. సమస్యను జఠిలం చేసేలా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం, మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల విషయంలో ఆనాడు మీరు ఎందుకు కనికరం చూపలేదు. అధికారం పోయి ఏం చేయాలో తోచక బురద చల్లుతున్నారు. కింది స్థాయి అధికారులు పొరపాట్లు చేస్తే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యం మాకు లేదు" అని మంత్రి శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు.

## త్వరలో ఏపీ వ్యాప్తంగా కూల్చివేతలు..

### మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో రూ.2290 కోట్లను కేంద్రం విడుదల చేయలేదని విమర్శించారు.

ప్రశాంతంగా ముగిసిన చివరి విడత పోలింగ్.. భారీగా ఓటింగ్ నమోదు

వర్షపు నీటి కాల్వల ఆక్రమణల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. బుడ మేరు ఆక్రమణల వల్ల విజయవాడ కు భారీ వరద వచ్చిందని మంత్రి అన్నారు. ఆపరేషన్ బుడ మేరు మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడతామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కాలువలు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని హెచ్చరించారు. ఏ రాజకీయ పార్టీ వారైనా, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపించి అక్రమ నిర్మాణాల కూల్చివేస్తామని హామీ ఇచ్చారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా టిడ్కో ఇళ్ల వంటి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపించి వారిని సంతోష పెట్టిన తర్వాతనే ముందుకెళ్తామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలకు విమర్శలకు అవకాశం ఇవ్వకుండా ముందుకెళతామని స్పష్టం చేశారు.

## 14 రాష్ట్రాలకు వరద సాయంగా రూ.5,858 కోట్లు విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ: వరద ప్రభావిత 14 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయక నిధులను మంగళవారంనాడు విడుదల చేసింది. రూ.5,858 కోట్లను విడుదల చేసినట్టు కేంద్ర హోం శాఖ అధికార ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర విపత్తు సహాయనిధి కి కేంద్ర వాటాగా జాతీయ విపత్తు సహాయ నిధి నుంచి ఈ నిధులను విడుదల చేస్తున్నట్టు పేర్కొంది.

### తెలంగాణకు రూ.416.80 కోట్లు, ఏపీకి రూ.1,036 కోట్లు

తెలంగాణ రాష్ట్రానికి వరద సహాయ నిధిగా రూ.416.80 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లను కేంద్రం విడుదల చేసింది. మహారాష్ట్రకు రూ.1,491 కోట్లు, అసోంకు రూ.716 కోట్లు, బీహార్‌కు రూ.655.60 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కు రూ.189.20 కోట్లు, కేరళకు రూ.145.60 కోట్లు, మణిపూర్‌కు రూ.50 కోట్లు,మిజోరాంకు రూ.21.60 కోట్లు, నాగాలాండ్‌కు రూ.19.20 కోట్లు, సిక్కింకు రూ.23.60 కోట్లు, త్రిపురకు రూ.25 కోట్లు, పశ్చిమబెంగాల్‌కు రూ.468 కోట్లు విడుదల చేసింది.

### కులమతాల పేరుతో దేశ ఐక్యతకు కాంగ్రెస్ విఘాతం

నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల 14 రాష్ట్రాలు వరద ప్రభావానికి గురయ్యారు. కేంద్ర బృందాలు పర్యటించి ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా అడ్వాన్స్‌గా నిదులు విడుదల చేస్తున్నట్టు హోం శాఖ తాజా ప్రకటనలో పేర్కొంది.

## మోడీ కలల ప్రాజెక్ట్ "బుల్లెట్ రైలు"కు.. జపాన్ అడ్డంకి!

### మొదటి పేజీ తరువాయి



జపాన్, భారతదేశంలో చాలా విషయాలపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. "ది హిందూ"లో వచ్చిన కథనం ప్రకారం.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ నేతృత్వంలోని అధికారుల బృందం ఇటీవల జపాన్‌కు మూడు రోజుల పర్యటనకు వెళ్లింది. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ప్రాజెక్ట్ కోసం జపాన్ తన కంపెనీల నుంచి రైలు సెట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలను కొనుగోలు చేయాలని కోరుతోంది. అలాగే.. ప్రాజెక్టు వ్యయం, పూర్తి చేసే సమయానికి సంబంధించి ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం లేదని సమాచారం. 2027లో ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు నడపాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### జపాన్‌కు అధికారుల పరుగులు..

రైల్వే బోర్డు సభ్యుడు అనిల్ కుమార్ ఖండేల్వాల్, నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ వివేక్ కుమార్ గుప్తా కూడా వైష్ణవ్‌తో పాటు జపాన్ వెళ్లారు. వార్షిక సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ కూడా ఈ ఏడాది చివర్లో టోక్యోలో పర్యటించనున్నారు. 508 కిలోమీటర్ల పొడవునా బుల్లెట్ ప్రాజెక్టు కోసం గుజరాత్, మహారాష్ట్రల్లో భూసేకరణ పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. 215 కిలోమీటర్ల మేర వయాడక్ట్ పనులు కూడా పూర్తయ్యాయి. కానీ.. భారతదేశం, జపాన్ మధ్య రోలింగ్ స్టాక్ అంటే రైలు సెట్లు, సిగ్నల్ సిస్టమ్‌లను సరఫరా చేయడానికి అయ్యే ఖర్చుకు సంబంధించి చర్చలు మందగించాయని సమాచారం.

### ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది..

ఈ ప్రాజెక్ట్ కోసం జపాన్ అన్ని రకాల సాంకేతిక మద్దతు, సాంకేతికతను అందిస్తోంది. అయితే దాని షరతు ఏమిటంటే సిగ్నలింగ్ సిస్టమ్, రైలు సెట్‌లను జపాన్ కంపెనీల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి. జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ యొక్క రుణ నిబంధనల ప్రకారం.. కవాసకి, హిటాచీ వంటి జపాన్ కంపెనీలు మాత్రమే ఈ టెండర్లు వేసేందుకు అవకాశం ఉంది. పెరుగుతున్న ప్రాజెక్ట్ వ్యయంపై ఏకాభిప్రాయం లేదు. దీని కోసం మొత్తం బడ్జెట్ రూ.1.08 లక్షల కోట్లు కాగా అందులో ఇప్పటికే రూ.60,372 కోట్లు ఖర్చు చేశారు.

### వ్యయం పెరిగే అవకాశం..

ఇందులో ఎక్కువ భాగం మౌలిక సదుపాయాల కల్పనకే వెచ్చించారు. ఇది రైలు సెట్‌లను కొనుగోలు చేయడానికి, సిగ్నలింగ్ సిస్టమ్‌ల ఇన్‌స్టాలేషన్‌కు ఖర్చులు పెరగనున్నట్లు సమాచారం. దీన్ని బట్టి ప్రాజెక్టు వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. షింకన్‌సెన్ టెక్నాలజీపై ఆధారపడిన జపాన్ రైలు సరిగ్గా 60 సంవత్సరాల క్రితం అక్టోబర్ 1, 1964న ప్రారంభించబడింది. ఇది ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు దాదాపు మూడు గంటల్లో దూరాన్ని చేరుతుందని అంచనా. ఈ ఏడాది ప్రారంభంలో సూరత్- బిలిమోరా మధ్య బుల్లెట్ రైలు 2026లో ప్రారంభమవుతుందని వైష్ణవ్ పేర్కొన్నారు. అయితే ఈ గడువు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## తిరుమలలో ప్రత్యేక పర్వదినాలు, భక్తులకు పండగే పండగ

### మొదటి పేజీ తరువాయి



ప్రతి విషయంలో టీటీడీ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుమలకు వచ్చి వెళ్లే భక్తులు టీటీడీపైన ఎలాంటి ఆరోపణలు చేయకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కంట్ డౌన్ మొదలైంది. ఈనెల మూడో తేదీ నుండి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. టీటీడీ ఈఓ శ్యామల రావు సంబంధిత అధికారులతో ఇప్పటికే అనేక సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులతో చర్చించారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుమలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని టీటీడీ అధికారులు అంచనా వేశారు. తిరుమాడ వీధుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్యాలరీలో భక్తులు బస చెయ్యడానికి టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమాడ వీధుల్లోని గ్యాలరీల్లో బస చేసే శ్రీవారి భక్తులకి అల్పాహారం, పాలు, మజ్జిగ, అన్నప్రసాదాలు సరైన సమయంలో అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ శ్యామలరావు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ. శ్రీవారి సేవలో తరిస్తున్న భక్త మండలి సభ్యుల సహకారం తీసుకోవాలని టీటీడీ అధికారులు నిర్ణయించారు. టీటీడీ, అగ్నిమాపక, అటవీ శాఖ, రెవిన్యూ, విజిలెన్స్, పోలీసు శాఖతో పాటు తదితర సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని టీటీడీ ఈఓ శ్యామల రావు సంబంధిత అధికారులకు సూచించారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఒక్కరు కూడా అసంతృప్తితో తిరుమల కొండ దిగకూడదని, ప్రతి భక్తుడిని సంతోషపరిచే పంపించాలా అధికారులు, సిబ్బంది పని చేయాలని టీటీడీ ఈఓశ్యామలరావు అధికారులకు సూచించారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు, టీటీడీ సిబ్బంది సూచించిన ప్రాంతాల్లోనే భక్తులు వారి వాహనాలు పార్కింగ్ చేయాలని టీటీడీ అధికారులు మనవి చేస్తున్నారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో విద్యుత్ దీపాలంకరణతో పార్కులు, తిరుమలలోని అన్ని సర్కిల్స్ అందంగా అలంకరిస్తున్నారు. కలియుగ వైకుంఠ దైవం వెంకటేశ్వరుడు కొలువుతీరిన తిరుమలలో అక్టోబర్ నెలలో విశేష పర్వదినాలు ఇలా ఉన్నాయి.

## శాశ్వతంగా ఇంటి వద్దకే పెన్షన్ డబ్బులు

### మొదటి పేజీ తరువాయి

మరోసారి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలులో నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడిన సీఎం చంద్రబాబు జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్‌ను రూ.4 వేలకు పెంచామని గుర్తు చేశారు. ఒకటో తేదీన అధికారులు మీ ఇంటికొచ్చి పింఛను ఇస్తున్నారని వెల్లడించారు. ఈ ప్రక్రియ ఇకపై కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఉద్యోగులకు జీతాలు సరిగా వచ్చేవి కావని.. జగన్ వెళ్తూ.. వెళ్తూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారంటూ మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతా ఇంతా కాదని.. ఇకపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసీపీ దౌర్జన్యాలకు పెట్టుబడిదారులు పారిపోయారని.. తాము పెట్టుబడులు తీసుకువస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. 'గత ఐదేళ్లలో అధికార యంత్రాంగం నిర్వీర్యం అయింది. మళ్లీ 1995 నాటి సీఎంను చూస్తారు. వైసీపీ హయాంలో ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. 22ఏ పేరుతో భూములు దోచుకున్నారు. మీరు గెలిపించిన 21 మంది ఎంపీలే నేడు మన రాష్ట్రానికి సంజీవనిలా మారారు. వాళ్లు లేకుంటే ఎంత కష్టపడినా ఉపయోగం ఉండేది కాదు.గత ప్రభుత్వంలో సీఎం మీటింగ్ అంటే పరదాలు కట్టేవారు.. చెట్లు కొట్టేసే వారు. గతంలో సీఎం మీటింగ్ అంటే ప్రజలకు నరకం కనిపించేది' అని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలోనే కర్నూలు నుంచి బళ్లారికి జాతీయ రహదారి తెస్తామని సీఎం రాయలసీమ ప్రజలకు హామీ ఇచ్చారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తామన్నారు. గతంలో ఉన్న నాసిరకం మద్యాన్ని కాదని మెరుగైన మద్యం పాలసీ తీసుకొచ్చామన్నారు. రూ.100 కోట్లతో మద్యం మాన్పించే కార్యక్రమం చేపడతామని మహిళలకు హామీ ఇచ్చారు. భర్తలకు మద్యం మాన్పించే బాధ్యత భార్యలదేనన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్ పంపిణీని దీపావళి రోజుప్రారంభిస్తామని మరోసారి వెల్లడించారు.



## కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది

### మొదటి పేజీ తరువాయి



ప్రజలకు రేవంత్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తోందని మండిపడ్డారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అటకెక్కించారని ఎద్దేవా చేశారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో హామీల పేరిట అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. తెలంగాణలో హైడ్రా పేరిట డ్రామా సృష్టిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. హర్యానాలో కాంగ్రెస్ నేతలు 7 హామీలు అంటున్నారని... ఇక్కడి ప్రజలకు కాంగ్రెస్‌ను నమ్మొద్దు అని చెప్పానని లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. కొత్త కొత్త డ్రామాలు తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో మోసపోయిన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కుటుంబం, బంధుప్రీతి, మైనార్టీ బుజ్జగింపులు, కులాల మతాల మధ్య చిచ్చుపెట్టే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందని లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు 6 గ్యారంటీలు అన్నారని, ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను ఓట్లకోసం నమ్మించి దగా చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పూర్తిగా కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. కౌలు రైతులకు రూ.15 వేలు భరోసా అన్నారని, కానీ నెరవేర్చలేదని చెప్పారు. రైతుబంధు పేరిట అన్నీ బంద్ పెట్టారన్నారు. గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అన్నారని, కానీ అమలు చేయలేదన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మహిళలకు ఎన్నికల్లో ఏడాదికి లక్ష రూపాయలు అన్నారని, అవి ఎప్పుడిస్తారో కూడా తెలియడం లేదన్నారు. మొత్తం తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి రావడానికే సరిపోతుంది కానీ ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని లక్ష్మణ్ విమర్శించారు. జీతాల మందం అప్పులు తెస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది 6 లక్షల మంది విద్యార్థులకు డబ్బులు లోన్ రూపంలో ఇస్తామని చెప్పారని అన్నారు. రైతులకు ఇచ్చింది రూ. 17 వేల కోట్లు మాత్రమేనని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మొదటి విడతలో రూ. 15 వేల కోట్లు అన్నారని ఆయన ప్రస్తావించారు. ఎంపీలు పార్లమెంట్‌లో తప్పుడు అంశాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ చట్టం తీసుకువస్తామని చెప్పారని అలా చేయలేదన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు చట్టం తీసుకురాలేదని ఎంపీ లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొత్త మద్యం పాలసీ ప్రక్రియ ప్రారంభమైంది.

### మొదటి పేజీ తరువాయి




11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మద్యం షాప్‌లకు లాటరీలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదలైందని చెప్పారు. ఇక ప్రీమియర్ షాపులకు, గీత కులస్తులకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు.

### పూర్తి వివరాలు ఇవే..

దరఖాస్తు రుసుము రెండు లక్షల రూపాయలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మూడు విధానాల్లో దరఖాస్తుల స్వీకరిస్తామని, జనాభా ప్రాతిపదికన లైసెన్స్ ఫీజు రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల మధ్య ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ఎంఆర్‌పీ కంటే అధిక రేటు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పర్మిట్ రూములకు, బెల్ట్ షాపులకు అనుమతి లేదని తెలిపారు. ప్రీమియర్ షాపులకు ఫీజును రూ.1 కోటిగా నిశాంత్ కుమార్ నిర్ధారించారు. మద్యం షాపుల నిర్వహణపై నిరంతరం నిఘా ఉంటుందని, స్కూల్స్, టెంపుల్స్ ఉన్న చోట వంద మీటర్ల పరిధిలో ఎటువంటి మద్యం షాపులకు అనుమతి లేదని క్లారిటీ ఇచ్చారు. మద్యం షాపులు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న అంశంపై నూతన మద్యం పాలసీలో నిబంధనలను పొందుపరిచామని, బీసీల పేరుతో షాపులు వేరే వ్యక్తి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### పేరొందిన బ్రాండ్స్ దొరుకుతాయి

ప్రతి షాపులో కచ్చితంగా 2 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యంతో పాటు పేరొందిన బ్రాండ్స్ కూడా మద్యం షాపులో దొరుకుతాయని, ఎవరన్నా నాణ్యత లేని మద్యం విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కొత్త మద్యం పాలసీ విధానం ఈ నెల 12వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఏ విధంగా న్యాయం చేయాలన్న దానిపై చర్చలు జరుపుతున్నామని తెలిపారు. కొత్త విధానం అమల్లోకి వచ్చేవరకు పాత విధానమే అమలులో ఉంటుందని ఆయన తెలిపారు. నూతన విధానం పాలసీలో సిండికేట్ అయ్యే అవకాశం లేదని విశ్వాసం వ్యక్తం చేశారు. 2017లో ఒక్కో షాపునకు 18 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పుడు అంతకంటే ఎక్కువ వస్తాయని ఆశిస్తున్నట్టు నిశాంత్ కుమార్ తెలిపారు.

# మాకు న్యాయం చెయ్యండి..
## కుమార్ గల్లి వ్యాపారస్తుల ఆవేదన..



నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : తమ వ్యాపారలకు ట్రాఫిక్ పోలీసులతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ వారు అంతరాయం కలిగిస్తున్నారని నిజామాబాద్ నగరంలోని కుమార్ గల్లీ వ్యాపారస్థులు ఆరోపించారు. ఈ మేరకు నిత్యం రద్దీగా ఉండే స్థానిక కుమార్ గల్లీలో రాకపోకలకు అంతరాయం కలిగే విధంగా ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన డివైడర్ స్టాపర్స్ కు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు... ఈ సందర్బంగా కుమార్ గల్లీ షాప్ ఓనర్స్ అస్సోసియేషన్ అధ్యక్షుడు గోపి శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు వచ్చి లక్ష యాభై వేలు రూపాయలు తీసుకున్నారని ఆయన తెలిపారు నిత్యం మహిళలకు కావలసిన అన్ని రకాల వస్తువులను మేము అందిస్తున్నామని ఆయన అన్నారు మహిళలకు కావలసిన వాష్ రూమ్ కోసం మున్సిపల్ అధికారులు స్థలాన్ని చూపెట్టాలని అడిగిన రెండు స్థలాలను చూపించిన మాకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు మేము ప్రతి ఒక్కరికి టెక్స్ లు కడుతున్న ఇక్కడ మాత్రం మున్సిపల్ అధికారులు మా దగ్గర ఒక లక్ష యాభై వేల రూపాయలు తీసుకొని రసీదులు ఇచ్చి ఇప్పటివరకు ఏమీ చేయకుండా ఉన్నారని వారు తెలిపారు ట్రాఫిక్ పోలీసులు మా షాప్ లోకి రావడానికి ముఖ్యమైన దారికి సిమెంట్ డివైడర్లు ఏర్పాటు చేసి మా వ్యాపారానికి అడ్డంకిగా మారిందని వారు వా బోయారు సిమెంట్ డివైడర్లను తొలగించి వ్యాపారస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీటివల్ల ఆ వ్యాపారం చాలావరకు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధించిన ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆర్డివైడర్లను తొలగించి న్యాయం చేయాలని వారు కోరారు. లేనియెడల మేము న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామంటున్నరు. ఇందులో ఓ కాంగ్రెస్ నేత వ్యాపారస్తులను వేధిస్తూ చందాల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు అని ఆరోపించారు. అతనికి ఎలాంటి డబ్బులు ఇవ్వకపోతే బెదిరిస్తూ బ్లాక్మెయిల్ చేస్తూ అధికారుల ను తప్పుదోవ పట్టించి మా వ్యాపారలను సాగకుండా ఆయన పలుకుబడి ఉపయోగిస్తున్నారని వారు ఆరోపణలు చేశారు. ఇకనైనా ట్రాఫిక్ పోలీసులు మరియు పోలీస్ సిబ్బంది మాకు న్యాయం చేయాలని వారు ఈరోజు నిరసన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి మేము చెల్లిస్తున్న జీఎస్టీ మరియు సేల్ టాక్స్ మున్సిపల్ సంబంధించిన రుసుములు చెల్లిస్తున్నప్పటికీ మాపైన కావాలని కక్షగట్టి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అని అధ్యక్ష కార్యదర్శులు మరియు వ్యాపారస్తులు మీడియా ముందు వాపోయారు ఇకనైనా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేసి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రపంచం గర్వించదగిన తత్వవేత్త సచ్చిదానంద మూర్తి.





పొన్నూరు (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :ప్రపంచం గర్వించదగిన తత్వవేత్తగా ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి గారు ఎనలేని ఖ్యాతి గడించారని మాజీ రాజ్యసభ సభ్యులు, విశ్వ హిందీ పరిషత్ నేషనల్ ప్రెసిడెంట్ వై.లక్ష్మీప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎన్టీఆర్ విజ్ఞాన్ లైబ్రరీ, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా సచ్చిదానంద మూర్తి గారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆయనపై ప్రత్యేకంగా రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు, విశ్వ హిందీ పరిషత్ నేషనల్ ప్రెసిడెంట్ వై.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ తత్వశాస్త్రం, వేదాంత శాస్త్రం వేరువేరని చెప్పినది మూర్తిగారేనని తెలియజేసారు. తన 14వ ఏటనే రచనలు రచించిన మేధావని కొనియాడారు. విద్యార్థులందరూ తెలుగు భాషను అమ్మ భాషగా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి ఆధ్యాత్మికత, ధార్మికతను పెంచుకోవాలన్నారు.

### చదువులో ఉన్న మర్మాన్ని గ్రహించారు : అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

చదువులో ఉన్న మర్మాన్ని గ్రహించారు కాబట్టే కొత్త సచ్చిదానంద మూర్తి గారు గొప్ప తత్వవేత్తగా ఎదిగారని అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి స్వయం కృషితో ఉన్నత స్థానాలకు అధిరోహించారన్నారు. ప్రతి విద్యార్థి సచ్చిదానంద మూర్తి గారి ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మొదటగా సంస్కృతంలో విద్యను నేర్చుకోవటం ప్రారంభించినప్పటికీ ఆ తర్వాత అనేక భాషల్లో ప్రావీణ్యం పొందడమనేది ఆయనకు మాత్రమే చెల్లిందన్నారు. ఆధునిక కాలంలో సర్వేపల్లి రాధాకృష్ణ, జిడ్డు కృష్ణమూర్తి గారితో సమానంగా పేరు ప్రఖ్యాతలు సాధించారని పేర్కొన్నారు. తత్వశాస్త్రంతో ప్రజల్లో మానవత్వాన్ని పెంపొందించి, సమాజంలో మార్పుకు కృషి చేశారని తెలియజేసారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా కళాశాలల అభివృద్ధికి, సర్వమతాల సౌభ్రాతృత్వానికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ఫిలాసఫీ డిపార్ట్మెంట్ మాజీ హెడ్, ప్రొఫెసర్ బీ.సాంబశివ ప్రసాద్ మాట్లాడుతూ సచ్చిదానంద మూర్తిగారు తన జీవితమంతా చదవడం, రాయడం, చెప్పడం, అధ్యయనం చేయడంలోనే ఉన్నారని తెలిపారు. మూర్తిగారితో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించడం తన జీవితంలో చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మూర్తిగారు తన జీవితమంతా అకడమిక్‌గా ఆలోచిస్తూనే ఉండేవారని తెలియజేసారు. 36 సంవత్సరాలకే ప్రొఫెసర్‌గా ఎంపికైన ఘనత మూర్తిగారికే దక్కుతుందన్నారు. ఆయన జీవిత కాలంలో 35కు పైగా పుస్తకాలను రచించారని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ మూర్తిగారి విస్తృత సేవల వల్లనే చాలా మంది పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. అందరి లాగా కాకుండా తనకంటూ ప్రత్యేక శైలిని అలవర్చుకోవడం వలనే ఆయనకు తత్వశాస్త్రంలో ప్రత్యేక స్థానం లభించిందన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సామాన్యులకు తత్వశాస్త్రాన్ని విపులంగా అర్థమయ్యేటట్లు వివరించడంలో ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. సచ్చిదానంద మూర్తిగారు ఎన్నో గ్రంథాలను ఆంగ్లంలోను, తెలుగు హిందీలో కూడా రచించి విశ్వవిఖ్యాతి గాంచిన మహా మేధావిగా పేరుగాంచారన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు అందరూ సచ్చిదానంద మూర్తి బోధనలను వారి జీవితంలో అనువదించు కోవాలన్నారు. అనంతరం కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు, అధ్యాపకులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసారు. అనంతరం ముఖ్య అతిథులను, కొత్త సచ్చిదానంద మూర్తిగారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొత్త రమేష్, రావెల సాంబశివరావు, డాక్టర్ సీ.వెంకటాచలం, డాక్టర్ పీ.సుబ్బారావు, సచ్చిదానంద మూర్తి గారి కుటుంబ సభ్యులు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన ఈ వ్యక్తి కనిపిస్తే సమాచారం అందించండి నిజామాబాద్ ప్రభుత్వ రైల్వే ఎస్సై..



నిజామాబాద్ (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : 01.10.2024 రోజు పోతంగల్ గ్రామానికి చెందిన సయ్యద్ మౌలానా సయ్యద్ సాబ్ వ:53, డ్రైవరు, మరియు అతని భార్య కలసి నెల్లూరు నుంచి నిజామాబాద్ కు కృష్ణ ఎక్ప్రెస్ లో రాత్రి 3 గంటలకు రాగా రాత్రి అయినందున రైల్వే స్టేషన్ ప్లాట్ఫామ్ పై నిద్రపోగా సయ్యద్ మౌలానా కు మానసిక పరిస్తితి సరిగా లేక భార్య నిద్రిస్తుండగా చెప్పకుండా వెళ్ళిపోయినాడు తరువాత చుట్టూ ప్రక్కల వెతికినా కనిపించలేదు. ఈ విషయం వెంటనే తన కుమారుడికి తెలియ చేయగా అతను నిజామాబాద్ చేరుకొని దరఖాస్తు ఇవ్వగా వెంటనే మిస్సింగ్ కేసు నమోదు చేసి రెండు స్పెషల్ పార్టీలను నియమించాము. అని అన్నారు నిజామాబాద్ వాసులకు ఎక్కడైనా ఈ మిస్సింగ్ వ్యక్తి కనిపించినచో వెంటనే, సాయిరెడ్డి ఎస్ఐ రైల్వే నిజామాబాద్ కి 8712658591 కు ఫోన్ చేసి తెలుప గలరని ఎస్సై కోరారు.

# టర్నింగ్ పాయింట్ ను వెడల్పు చేయండి

-స్థానిక ప్రజాప్రతినిధులు వర్తకులు ప్రజలు డిమాండ్

-అధికారులు విజ్ఞప్తి మేరకు తక్షణం వెడల్పు పనులు ప్రారంభం

-సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు



రాజవొమ్మంగి,(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఎన్ హెచ్ 16 ఈ అథారిటీ వారు రోడ్డు వెడల్పులు విషయంలో అనేక లోపాలు ఉన్నాయని స్థానిక ఆరోపించారు రాజవొమ్మంగి ప్రధాన జంక్షన్ అయిన అల్లూరి కూడలి వద్ద నాలుగు రోడ్లు జంక్షన్ నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం,టర్నింగ్ పాయింట్ ఉండటంతో హైవే నిర్మాణ అథారిటీ వారు పూర్వం కొలతలు ప్రకారం కాకుండా తక్కువ విస్తీర్ణంతో జంక్షన్,టర్నింగ్ పాయింట్ వద్ద నిర్మాణ పనులు చేయడం గ్రామంలో చర్చనీయాంశమైంది టర్నింగ్ పాయింట్ వద్ద తక్కువ విస్తీర్ణంలో రోడ్డు వేస్తే రోడ్డు మార్జిన్ కనపడక వాహనదారులు ప్రమాదాలకు గురైయ్యే అవకాశం ఉంటుందని సోమవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులు నిర్మాణ పనులు ఆపడం జరిగింది ఈ విషయం పై రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్ సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, స్థానికులతో కమ్మరి పేట రామాలయం వద్ద మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం అందరి విజ్ఞప్తి మేరకు అల్లూరి జంక్షన్ వద్ద టర్నింగ్ పాయింట్ పెంచేలా చర్యలు తీసుకుని తక్షణం వెడల్పు పనులు ప్రారంభించాలని ఆదేశాల జారీ చేశారు అనంతరం



స్థానిక బస్సు స్టాండ్ స్థలాన్ని పరిశీలించి బస్సు స్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మఠం విజయభాస్కర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె సత్యనారాయణ,సిఐ ఎన్ సన్యాసి నాయుడు, గొల్లపూడి పెద్దిరాజు,బొదిరెడ్డి త్రిమూర్తులు,ముప్పన కేశవ్,దంతులూరి శివాజీరాజు,ఊటాల ఉదయ భాను,చీడిపల్లి అప్పారావు,ఈగల జానీ,పివిఎస్ అప్పారావు,బివిఎస్ఎన్ గుప్తా,కనిగిరి దుర్గా ప్రసాద్, గణజాల తాతారావు,కనిగిరి వీరబాబు,పోలీసు సిబ్బంది,అధికారులు, స్థానిక ప్రజలు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు రోడ్డు మార్గాన వాహనదారులకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిఐ ఎన్ సన్యాసినాయుడు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు

# బంగారు బతుకమ్మ

హసన్ పర్తి మండలం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :ప్రపంచంలో ఉన్న దేశాలలో మన భారతదేశం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. మనదేశసంస్కృతి,సంప్రదాయం అన్నీ దేశాల్లోకెళ్ల ప్రత్యేక తనుకలిగిఉంటుంది.భగవంతుడి ని పూజించడం,ప్రకృతిని ఆరాధించడం, మన దేవతలను కొలవడం,ఆచార వ్యవహారాలను పాటించడం ఇలా అనేక రకాలుగా చెప్పుకోవచ్చు.మనం దేవుడిని ఎక్కువగా పులతో పూజిస్తాం,అయితే పులతో పూజించడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆచారమైతే...ఆ పులనే పూజించే విలక్షణ సంస్కృతి మన రాష్ట్రానిది.ప్రకృతిని ఆరాధించే మహోన్నత వారసత్వానికి ప్రతీక మన బతుకమ్మ పండగ.మన రాష్ట్ర సమాజపు సమిష్టి తత్వాన్ని ప్రతిబింబించే పండగ ఇది.సమాజంలో, కుటుంబం లో మహిళల ప్రాధాన్యతను గౌరవాన్ని చాటి చెప్పే పండగ మన బతుకమ్మ పండుగ.మన రాష్ట్ర ప్రసిద్ధ పండగ ఈ బతుకమ్మ. ఇది పడతుల ప్రత్యేక పండగ.బతుకమ్మ బ్రతుకు ని కొలిచే పండగ.బతుకునిచ్చే తల్లిని శక్తి రూపంగా భవిస్తూ,అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు లక్ష్మీ, గౌరి దేవిలను అభేదిస్తు, ఆట,పాటల ద్వారా పూజిస్తూ రకరకాల వంటలను ,నైవేద్యం గా సమర్పిస్తూ,మనకున్నంత లో కొత్త బట్టలు,నగలు,దరిస్తూ,ఆడబిడ్డల్ని పండగకు ఆహ్వానించుకుని జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ.అసలు ఈ పండగ విషయానికి వస్తే,అశ్వేయుజ మాసం వస్తుందంటే,బతుకమ్మ పండుగ కూడా వచ్చినట్లే.భాద్రపద అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండగ మన రాష్ట్రంలో ఎంతో వైభవంగా జరుపుకుంటాం అందుకే ఇది మన రాష్ట్ర పండుగ అయ్యింది.ఆశ్వేయూజ శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమావాస్య రోజు 'పిత్ర అమావాస్య',గా లేక ఎంగిలి పూల బతుకమ్మ గా పిలుస్తారు.ఆ నాటి నుండి నవమి వరకు తొమ్మిది రోజులు ఈ వేడుకను జరుపుకుంటాం.'మహర్నవమి' గా నవమి రోజు 'సద్దుల బతుకమ్మ పండగ',పేరుతో పెద్ద ఎత్తున బతుకమ్మ పేర్చుకొని వైభవంగా పండగను జరుపుకుంటాం.ఈ సంవత్సరం అధిక ఆశ్వేయూజ మాసం వచ్చింది.తీరు, తీరు పూలతో,తీరైన వంటలతో తల్లిని కొలుస్తూ పాడే పాటలు తమ జీవితంలో ఎదురయ్యే సన్నివేశాలతో కూడిన పాటలు,బతుకమ్మ పండుగలో పాడుకునే పాటలు ఎన్నో. అంతేకాకుండా పండగ ప్రారంభం నుండి తొమ్మిదవ రోజువరకె కాకుండా బతుకమ్మ ను సాగనంపే వరకు ఎన్నో సన్నీవేషాలు,వాటికి తగిన పాటలు,ఆటలు నిజంగా చూసే కళ్ళకు ,వినే చెవులకు ఆనందమే. ఈ పండగ వర్షాకాలం చివర్లో, శీతాకాలం తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చేరువులన్ని నీటితో నిండుకుంటాయి రకరకాల పువ్వులు,రంగురంగులలో ఆరుబయలలో పూసి ఉంటాయి.వీటిలో గునుగు పువ్వు,తంగేడు పువ్వు ఎక్కువగా పూస్తాయి.బంతి,చామంతి,

నందివర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం.వీటి అన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పూలతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ఒక సంప్రదాయంగా,ఒక ఆటగా ,ఒక పాటగా చిన్నప్పటినుండి పరిచితమే.ఎవరు బాగా చేస్తారు,ఎవరు ఎక్కువగా పాటలు పాడతారు...... ఇలా ఇవన్నీ సద్దుల బతుకమ్మ రోజు పొద్దుటినుండే ఇంట్లో హడావుడిగా ఉంటుంది. ఇక బతుకమ్మ ప్రారంభమైన మొదటి రోజు నుండి తొమ్మిదవ రోజు అంటే సద్దుల బతుకమ్మ వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేక నైవేద్యాలు ఆ అమ్మవారికి సమర్పిస్తారు.మొదటి రోజు వక్కలు, తులసి ఆకులు,సత్తుపిండి మొదలైనవి.రెండవ రోజు బెల్లం వేసి ఉడికించిన శనగ పప్పు,నాలుగో రోజు నానిన బియ్యం,ఐదవ రోజు అట్లు పోసి ప్రసాదంగా పంచుతారు.ఆరవ రోజు బతుకమ్మ ను పేర్చడము,ఆడడము ఉండదు.ఆరోజు బతుకమ్మ అలిగింది అనే విశ్వాసం ఒకటుంది.ఇక ఏడవ రోజు పప్పు బెల్లం,ఎనిమిదవ రోజు నువ్వులు బెల్లం కలిపిన ముద్దలు ప్రసాదంగా పంచుకుంటారు.ఇక తొమ్మిదవ రోజు నాటి బతుకమ్మ ను సద్దుల బతుకమ్మ అంటాము. పండగ ఉత్సాహం ఈ రోజు అధికంగా కనిపిస్తుంది.దసరా పండుగకు ముందు రోజున ఈ బతుకమ్మ పండగ.ఇప్పటికే ఆడపడచులందరు పుట్టింటికి చేరడంతో ఇళ్ళన్నీ కోలాహలంగాను మరియు పల్లెను చేరేవాళ్ళతో ఊర్లన్నీ సంబరంగ ఉంటాయి .అంతేకాదు ఈనాటి బతుకమ్మ ను ఎక్కువ పూల తో చాలా పెద్దగా చేసి ఐదు రకాల సద్దులు, లేక తొమ్మిది రకాల సద్దులు కలిపి నైవేద్యం గా కలిపి పూజచేస్తారు. ఇక బతుకమ్మ ను పేర్చే విధానానికి వస్తే గునుగు,తంగేడు పూల తో పాటు మిగతా రంగురంగుల పూలు వలయకరంగా,ఆకర్షణీయంగా ఉండేవిధంగా బతుకమ్మను తయారు చేస్తారు.పూజించే తీరును బట్టి ప్రజలు తనను ఆరాధించడానికే శక్తి ఆ రూపాన్ని కోరిందా అనిపిస్తుంది.శ్రీ చక్రోపాసనం, సర్వోత్కృష్టమైన శక్తి ఆరాధన విధానాల్లో ఒకటి.బతుకమ్మ ని పేర్చేటప్పుడు కమలం,షట్చక్రమ్,అష్టదల పద్మాన్ని వేసి పేర్చడం మొదలు పెడతారు. ఇలా బతుకమ్మ ను పూర్తిగ పేర్చాక బతుకమ్మ పైన పసుపు తో చేసిన గౌరమ్మను నిలపడం జరుగుతుంది. ఇక్కడ స్త్రీ లు బతుకమ్మ ను లక్ష్మీ, సరస్వతి గా భావించి పూజిస్తారు. బతుకమ్మ పండగ రోజు సాయం కాలం,గ్రామంలోని గుడి ముందర లేదా కాళీ స్థలం లో బతుకమ్మ ను ఆడే చోట వెంపలి చెట్టు గాని,పిండి చెట్టు గాని పెట్టి గౌరమ్మను నిలిపి పూజ చేసి ఆట ప్రారంభిస్తారు.ఒకరు పాటచెప్పడం ,మిగిలిన వాళ్ళు పాడడం చేస్తారు.బతుకమ్మ పాటలు ఎన్నో ఉన్నప్పటికీ బహుళ ప్రచారం లో ఉన్న పాటలు "శ్రీలక్ష్మి నీ మహిమలు గౌరమ్మ చిత్రమై తోచునమ్మ గౌరమ్మ.శ్రీగౌరి నీపూజ ఉయ్యాలో.ఒక్కేసి పువ్వేసి చందమామ.ఇలా పాడుతూ శుభము కలగాలని గౌరమ్మని వేడుకుంటారు మహిళలు.ఆట అయ్యాక పసుపు గౌరమ్మను తీసి చివరకు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారు.



ఆ పై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో,పసుపు గౌరమ్మతో వాయనాలు ఇచ్చిపుచ్చు కుంటారు. తర్వాత ఇంటి నుంచి తెచ్చిన పెరుగన్నం,సత్తుపిండి, పల్లిపిండి ,బెల్లం,పంచదార కలిపి చేసిన ప్రసాధాలను పంచు కుంటారు. ఇలా సాగే బతుకమ్మ ఆట,పాటను గమనిస్తే ఈ పండగ ప్రయోజనమేమిటో అర్థమవుతుంది. అన్ని వర్గాలవారు కలసి ఆడటంతో మానవ సంబంధాలు, సమిష్టి భావనలు పెంపొందుతాయి.భారతదేశ ఔన్నత్యాన్ని తెలంగాణ ప్రశస్తిని తెలిపే ఈ సాంస్కృతిక విశిష్టత తరతరాలుగా కోన సాగుతుంది.స్త్రీ ల కళాత్మకత వెళ్ళడౌతుంది. కుటుంబం, అనుబంధం, చారిత్రక నేపథ్యం ,పౌరాణికతలు మొదలైనవి జోడించిన పాటల వల్ల రాబోయే తరానికి మౌఖికంగా ,ఆచారణాత్మకంగా ఆ సాహిత్యాన్ని,వారసత్వాన్ని అందించిన వాళ్ళం కూడా అవుతాం. బతుకమ్మ పండుగ వెనక అనేక కథలు ప్రాచుర్యం లో ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది.ఒక బాలిక భూస్వాముల ఆకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంది.అపుడు ఆ ఊరి ప్రజలందరూ ఆమెను కలకాలం "బతుకమ్మ"అని దీవించారట.అప్పటినుంచి ఆ బాలికను కీర్తిస్తూ గౌరమ్మను పూజిస్తూ స్త్రీ లకు సంబంధించిన పండుగగా బతుకమ్మ ప్రాచుర్యం పొందింది.బతుకమ్మ వేడుక సందర్భంగా స్త్రీలు అందరూ తమకీ ఎలాంటి ఆపద రాకూడదని గౌరమ్మని వేడుకుంటారు.ఇలా బతుకమ్మ కి సంబంధించిన మరికొన్ని కథలు కూడా ప్రచారంలో ఉన్నాయి. విశ్వమానవాళికి భిన్నత్వంలోని అందాన్ని తెలిపి ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని చాటే పండగ మన బతుకమ్మ పండగ.కనుక మన రాష్ట్రానికి పరిమితమైన ఈ సంస్కృతిని కొనసాగించడానికి ప్రతీ తెలంగాణ బిడ్డ జాగృతం కావాలి.ముందు తరాలకీ మన ఈ ఘనమైన వారసత్వంని ఆత్మీయంగా అందిద్దాం.గర్వాంగా ప్రతీ తెలంగాణ ఆడబిడ్డ బతుకమ్మ తలకెత్తాలి.అందమైన బతుకమ్మ పాటలు మనసారా పాడుకోవాలి.బతుకమ్మ ఆటతో బ్రతుకు బంగారమవ్వాలి.

### "హామీ పత్రం"

గౌరవ నీయులైన ఎడిటర్ గారికి నమస్కారం.నేను రాసిన ఈ రచన "బంగారు బతుకమ్మ"నా స్వంత రచన.దేనికి అనువాదం,అనుకరణ కాదు. కృతజ్ఞతలతో. ఇట్లు టి.సంయుక్తాకృష్ణమూర్తి,కరీమబాద్, వరంగల్ జిల్లా.

# వీణాదరి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



చొప్పదండి, (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని వీణాదరి ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా, అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. పాఠశాల విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినిలు అందరూ కలిసి వివిధ రకాలైన పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. గౌరీ దేవిని పూజించారు. తదనంతరం బతుకమ్మలను పాఠశాల ఆవరణలో ఒకచోట పెట్టి కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ గౌరీదేవికి టెంకాయ సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. మహిళలందరూ సంబరంగా తొమ్మిది రోజులపాటు ఆడుతూ పాడుతూ సంబరం చేసుకుంటారు అని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, కవిత, దీపిక, సాహితీ, అనూష, తేజ, సువర్ణ, లక్ష్మీ మాల, సౌమ్య మరియు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమరచింతలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని అమర చింత మునిసిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిఎంఆర్ఎం పాఠశాల లో మహిళా ఉపాధ్యాయురాలు బతుకమ్మలను తయారు చేసి అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు బాలికలతో కలిసి బొడ్డెమ్మ ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణవేణి ఉపాధ్యాయులు సునీత, బండారి వరలక్ష్మి తో పాటు ఉపాధ్యాయులు దోమ శ్రీనివాసులు, అగ్రిప్ప పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమం



రాజవొమ్మంగి, (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో 8వ తరగతి ఎ సౌమ్య శ్రీ,10వ తరగతి కె వరుణ్ సందీప్,9వ తరగతి కె గిరి సాయి చరణ్,లు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విజయం సాధించిన విద్యార్థులను ఎంఇఓలు సత్యనారాయణ దొర,సూరయ్య రెడ్డి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు అలాగే సోమవారం కాకినాడలో జరిగిన అండర్ 17 కబడ్డీ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఎంపికైన విద్యార్థి డి సందిప్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయులు అధికారులు అభినందించారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,ఎంఇఓలు, వ్యాయామ ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీమంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డికి నివాళులర్పించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటిలి



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :మాజీ మంత్రి స్వర్గీయ ఎల్కోటి కోటి ఎల్లారెడ్డి 89వ జయంతి వేడుకలను మంగళవారం మక్తల్ పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై ఎల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజకీయ కురువృద్ధుడుగా ఆయన పేరుగాంచారని ఎమ్మెల్యే అన్నారు. మంత్రిగా ఆయన ఈ రాష్ట్రానికి నియోజకవర్గానికి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. తన మంత్రి హెూదాలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కోటి ఎల్లారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు ఆసరాగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

-లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన తంగిరాల సౌమ్య

-ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని మంగళవారం పండుగలా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ భోరోసా పింఛన్ల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణంలోని 15,16 వార్డు సచివాలయాల పరిధిలో పర్యటించి, ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. ఒకటో తేదీ తెల్లవారి ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు అన్నారు. పింఛన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం..!!

## ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్)** :రాబోయే దసరా పండుగను పురస్కరించుకొని ఈరోజు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం ప్రారంభంలో వికారాబాద్ పట్టణ అభివృద్ధికి విశేష సేవలు అందించి, వికారాబాద్ పట్టణ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి ఇటీవల స్వర్గస్తులైన చీకటి మర్ల విశ్వనాథం గారి ఆత్మకు శాంతి చేకూరాలని కౌన్సిల్ సభ్యులు 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు, అక్కడ చేపట్టే పనులకు సంబంధించిన ఎజెండాను చైర్ పర్సన్ గారు కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఆలంపల్లిలో రావణ దహనం ఇతర ఏర్పాట్లు.. గంగారం, కొత్తగడి, అనంతగిరిపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి, గుడిపల్లి, దన్నారం, వెంకటాపూర్ తాండ, ఎన్నేపల్లి, రాజీవ్ గృహకల్ప, శివరాం నగర్ మొదలైన కాలనీలలో దసరా ఉత్సవాల ఏర్పాట్లకు కావాల్సిన విధుల ఎజెండాను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ గారు వెల్లడించారు. కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరగడానికి సహకరించి, ఎజెండాను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులకు చైర్ పర్సన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ లో డిఈ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన డిఈ ప్రశాంత్ ని శాలువా, పూలమాలతో సన్మానించిన చైర్ పర్సన్ .. అభినందన వీడ్కోలు తెలిపారు. అలాగే కొత్తగా వచ్చిన డిఈ రాకేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్లు సురేష్, రామస్వామి, కిరణ్ పటేల్, జైదుపల్లి మురళి, కొండేటి కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాములు, మహిళా కౌన్సిలర్లు శ్రీదేవి, మొముల స్వాతి, సునీత గౌడ్, ప్రభావతి, దేవి, ఫైమీద బేగం, నజ్రీన్, రాజ్యలక్ష్మి, ప్రవళిక, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, షరీఫ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామునే తలుపు తట్టి నేరుగా ఇళ్లకే పింఛన్.

-ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న మహాకూటమి ప్రభుత్వం.

-జి.కొండూరు మండలంలో 8,661 మంది లబ్ధిదారులకు రూ.3,67,77,500లు చెల్లింపు.

-మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,**(అక్టోబర్ 01 జనం రిపోర్టర్)** : ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధితో పాటు పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతినెలా ఠంచనుగా 1వ తేదీన తెల్లవారు జామునే తలుపు తట్టి పేదల ఇళ్లకే నేరుగా పింఛన్ల సొమ్ము అంద జేస్తున్నారు. జి.కొండూరు మండ లంలోని కట్టుబడిపాలెం గ్రామంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం లబ్ధిదారులకు ఫించన్ల సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పేదల పడుతున్న అవస్థలను గుర్తించిన సీఎంచంద్రబాబు పింఛన్ల సొమ్మును పెంచి మరీ పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. జి.కొండూరు మండల వ్యాప్తంగా 8,661 మంది లబ్ధిదారులకు రూ.3,67,77,500లు పింఛన్ల సొమ్మును నేడు అందజేస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడి వారికి సొమ్మును అందజేసి, భరోసా కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక సమస్యలపై వివరించగా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యతా క్రమంలో తగు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొన్ని సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అనారోగ్య బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కు గ్రామంలో స్థానిక నాయకుల నుంచి ఘనస్వాగతం లభించింది. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవము



బాపట్ల **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** బావ పూరి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం ఎన్జీ ఓ హోమ్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్. ఎన్టీఆర్ అవార్డు గ్రహీత కె. ఎస్ టి. సాయి మంగళవారంపాల్గొని మాట్లాడుతూ ప్రతి జిల్లాలో 150 పడకలతో సౌకర్యవంతమైన వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని, డే కేర్ సెంటర్లు, రవాణా చార్జీల్లో రాయితీ, ప్రయాణంలో ప్రత్యేకించి సీట్లు కేటాయించాలని అన్నారు. బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కు ఒక భవనము, స్థలము కల్పించవలసినదిగా కమిషనర్ కు సీనియర్ సిటిజన్స్ మెమోరాండం సమర్పించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు జీ.వి.బ్రహ్మం, కోటి సుబ్బారావు, దీవి. శ్రీనివాసమూర్తి, రావూరి నరసింహ వర్మ, పిఎస్ ఆనందకుమార్ తదితరులను ఘనంగా మెమెంటాలతో సత్కరించారు.కార్యక్రమంలో డాక్టర్ నరేష్ రెడ్డి, బొ లగాని వెంకటేశ్వర్లు, శాంతారామ్, సిద్దయ్య, బందా బాబు, పి.సి.సాయిబాబా, డాక్టర్ శ్రీనివాసులు, పి. చిన వీరరాఘవులు అమూల్యమైన సందేశం అందించారు.

# పేదలకు సాయం చేయటమే నిజాం నైజంశీ

-అనారోగ్యం తో ఉన్న వారికి నిత్యావసర సరుకులు అందజేత

-వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాలు తూచాటప్పకుండా పాటిస్తున్న నిజాం



బాపట్ల **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ఇటీవల నది ముళ్ళయాపాలెం తెలుగుదేశం పార్టీ అభిమాని, కార్యకర్త అనారోగ్యానికి గురిఅయ్యారు.నిత్యం కాయ కష్టం చేసుకొని జీవించే అతను పనికి వెల్లకపోవటం తో కుటుంబం గడవటమే కష్టంగా మారింది. విషయం తెలుసుకున్న ఛందోలు తెలుగుదేశం పార్టీ నాయకులు నిజాం తమ పార్టీ నాయకులు, ఉమ్మడి పార్టీ నాయకులని కలువుకొని వర్మ ఆదేశాలతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల కు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుంది అని నిజాం నిరూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ గురువు వేగేసిన నరేంద్ర వర్మ అడుగుజాడల్లో నడవటమే తన ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పేదవాడికి సాయం చేయాలి అనే ఉద్దేశ్యం తన రాజకీయ గురువు నుండి నేర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్, ఆరిఫ్, మస్తాన్ బేగ్, దరియ, దాదా, రహీం, జునైడ్, అమీరా, రెహన, సాగర్, జానీ, చిన్నా పాల్గొన్నారు.

# సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు

## ప్రిన్సిపాల్ శాంతరాం కర్ణ





హసన్ పర్తి మండలం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ఆత్మీయ అతిథులుగా గరిగే సరిత ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ పూర్వ విద్యార్థి హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలన్నీ కూడా ప్రకృతితో మమేముక్తమై ఉన్నాయని మన తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల అతిపెద్ద పండుగ బతుకమ్మ సామాజిక అనుబంధాన్ని పెంచేదిగా ఉంటుందని తొమ్మిది రోజులు మహాలయ అమావాస్య నుండి మొదలుకొని దుర్గాష్టమి వరకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క తీరుగా బతుకమ్మను రకరకాల పూలతో గోపురం పేర్చి నడుమ పసుపు ముద్దతో గౌరమ్మను చేసి ఆటపాటలతో సంబరంగా జరుపుకునే వేడుక మన బతుకమ్మ పండుగ అని చివరి రోజు సద్దుల బతుకమ్మగా పూజించి చెరువులు కాలువలు నీటి ప్రదేశాలలో ఆడి పాడి ఆరోజు చేసిన పిండి తీపి పదార్థములను వాయనంగా ఒకరికొకరు ఇచ్చుకొని చెరువులో నిమజ్జనం చేయడం జరుగుతుంది. తంగేడు పూలు గునుగు పూలు, కట్ల పూలు బంతిపూలు చేమంతి పూలు ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా వర్షపు నీటితో నిండిన చెరువులు కాలుష్యం కాకుండా అందులో నివసించే జలచరములకు హాని కలగకుండా ఈ పూల ద్వారా నీటిని శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపినారు. తద్వారా మన భారతీయ సనాతన ధర్మంలో భూత దయ అన్ని ప్రాణులను ఆదరించాలని భావనతో ఈ పండుగ ఉంటుందని తెలిపినారు. ఆత్మీయ అతిథులు గరిగే సరిత మాట్లాడుతూ ఈ బతుకమ్మ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులందరూ రకరకాల పూలతో పేర్చుకు వచ్చిన బతుకమ్మలతో మరియు విద్యార్థులందరూ రకరకాల సంప్రదాయ దుస్తులతో చూడచక్కగా బతుకమ్మలు ఎంత అందంగా ఉన్నాయో అంత అందంగా ఉన్నారని ఈ బతుకమ్మ పండుగ చోళ వంశపు రాజు ధర్మాంగదుడు కాలంలో ప్రారంభమైనట్లుగా చరిత్రకారులు భావిస్తున్నారని అప్పటినుండి మన ఆడబిడ్డల పండుగగా జరుపుకుంటున్నామని శరత్ కాలంలో వచ్చే ఈ పండుగ పార్వతి దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ మాతృదేవతలకు జీవం పోయడంలా ఉంటుందని పాడిపంటలు ఇంటికి చేరి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉంటారని ఈ బతుకమ్మ పండుగ ప్రారంభం నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభమవుతాయని ఆ దేవి ఆశీస్సులు మనందరిపై ఉండాలని పూర్వ విద్యార్థిగా ఆత్మీయ అతిథిగా నన్ను ఆహ్వానించి మన రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపినారు .పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో కృత్రిమమైన ప్లాస్టిక్ కాగితపు బతుకమ్మలు తో పండుగ నిర్వహించుకోవడం జరుగుతున్నదని ఇది పర్యావరణానికి హాని జరుగుతుందని కాబట్టి మన పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాల కావున విద్యార్థులు అందరూ కూడా ప్రకృతిలో లభించే పూలతోటే బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆ పార్వతీ అమ్మవారి ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని తెలిపినారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు అతిథులు ఉపాధ్యాయులు సుమారు 200 బతుకమ్మలతో బతుకమ్మ పాటలతో ,కోలాటాలతో పాఠశాల ప్రాంగణంలో ఆడి పాడి సంబరాలు చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ , ఉపాధ్యాయులు జూపాక నాగరాజు,ఏ వెంకట్,ది అచ్యుత్ రెడ్డి,పి వెంకటేశ్వర్లు, ఈ ప్రవీణ్,సిహెచ్ సంధ్య, సుచిత్ర,రాధా కుమారి, సబిహా సరిత, ప్రవళిక, దేవిక,గీత మొదలగు వారు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

-అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు....

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్....



రామగుండం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై, పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత, రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-అక్టోబర్-2024 నుండి 01-నవంబర్-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-అక్టోబర్-2024 నుండి 01-నవంబర్-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# మైలవరం నియోజకవర్గంలో రైల్వే సమస్యలను వివరించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,**(అక్టోబర్ 01 జనం రిపోర్టర్)** : 04-10-2024న జరగనున్న రైల్వే బోర్డు జనరల్ మేనేజర్ సమావేశంలో మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎజెండా అంశాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. రైల్వే సమస్యలపై విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ గుమ్మళ్ల సృజన, జిల్లా అధికారులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ పాల్గొని, నియోజకవర్గ సమస్యల గురించి ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ నాలుగు రోడ్ ఓవర్ బ్రిడ్జి ( ఆర్ఓబి ) ప్రతిపాదనలు ఇప్పటికే రైల్వే శాఖకు పంప బడ్డాయని పేర్కొన్నారు. భూసేకరణ సర్వే, ట్రాన్స్ కో సర్వే, భూసార పరీక్ష కూడా పూర్తయిందన్నారు. రైల్వే గతి శక్తి బోర్డు వద్ద మంజూరు కోసం ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కొండపల్లి వద్ద ఎల్.సి నెంబరు 140 ఆర్.ఓ.బి, ఇబ్రహీంపట్నం మండలం ఈలప్రోలు వద్ద ఎల్.సి నెంబరు 147 ఆర్.ఓ.బి, విజయవాడ రూరల్ మండలం రాయనపాడు వద్ద ఎల్.సి నెంబరు 148 ఆర్.ఓ.బితో పాటు ఆర్.యు.బి, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వద్ద ఎల్.సి నెంబర్ 150 ఆర్.ఓ.బిలను నిర్మించాలన్నారు. రాయనపాడు గ్రామ ప్రాంతంలో మూడు అదనపు ట్రాక్‌లు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. దాని కారణంగా రెండు వైపులా ఉన్న కాలువలు పూర్తిగా మూసివేయబడ్డాయి. రైల్వే శాఖ ద్వారా ఇరువైపులా కొత్త డ్రెయిన్లు నిర్మించాల్సి ఉంది. తాగునీటి పైపులైన్లు కూడా దెబ్బతిన్నాయని, పునరుద్ధరణ ఛార్జీలు చెల్లించకుండా పైప్‌లైన్‌లను మరమ్మతు చేయడానికి అనుమతి ఇవ్వవచ్చన్నారు. రైలు నెంబర్ 07755 (డోర్నకల్ నుండి విజయవాడ) ప్యాసింజర్ కరోనా సమయంలో ఆపివేయబడిందన్నారు. వ్యవసాయ కార్మికుల సౌకర్యార్థం దానిని పునరుద్ధరించాలన్నారు. ప్రతిరోజూ వారు వ్యవసాయ పనులకు హాజరు కావడానికి తెలంగాణ నుండి ఎంతో మంది ఈ రైలుపై ఆధారపడి ప్రయాణిస్తారన్నారు. ఇది వారి జీవనోపాధికి అత్యంత అవసరమన్నారు. రాయనపాడు రైల్వే స్టేషన్‌లో గోల్కొండ మరియు శాతవాహన రైళ్లకు స్టాప్ ఇవ్వాలని కోరారు. ఇది ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలైన మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కొంత భాగానికి సౌకర్యంగా ఉంటుందన్నారు. దీన్ని ఏర్పాటు చేస్తే విజయవాడ మెయిన్ స్టేషన్‌లో రద్దీని నివారించవచ్చన్నారు. వీటన్నింటినీ గురించి రైల్వే బోర్డు జనరల్ మేనేజర్ సమావేశంలో వివరించి, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని వెంటనే అమలు చేయాలి



రేపల్లె **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్)** :భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఈరోజు బస్టాండ్ సెంటర్లో గల ఏ ఐ టి యు సి ఆఫీసు నుండి నెహ్రూ బొమ్మ మీదగా రింగ్ రోడ్డు సెంటర్ నుండి ఆర్డిఓ ఆఫీసుకి ప్రదర్శనగా కార్మికులు ఈ వెళ్లడం జరిగింది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీ ఏదైతే ఉందో అది తక్షణం అమలు చేయాలని పి నాగాంజనేయులు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ ఉచిత ఇసక హామీ అమలు జరగకపోవటం మూలంగా, రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు లక్షలాదిమంది ఉపాధి కోల్పోయారని ఆయన అన్నారు,తక్షణం ఉచిత ఇసుక పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆర్డీవో గారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఆ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ నందు పార్లమెంటులో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, కార్మికులకు అనేక రక్షణ స్కీములను చట్టబద్రత కల్పించారు, గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న స్కీములన్నీ ఆపివేయటం జరిగింది.ఈ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా భవన నిర్మాణ కార్మికుల స్కీములన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. డెత్, యాక్సిడెంట్,కానుపు, పెళ్లి స్కీము, మొదలగు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో ఉన్న స్కీం లన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక ఆన్లైన్ సిస్టంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని,ఇసుక కి బదులుగా మట్టి వస్తుందని, భ వన యజమానులు ఆందోళనలకు గురవుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మిక సంఘ ఏరియా అధ్యక్షులు జి.శ్రీమన్నారాయణ, దాసరి శ్రీనివాసరావు,బాబు నాంచారయ్య, కాళిదాసు, తోట పూర్ణచంద్రరావు,మేఘ దాసు కోటేశ్వరరావు,మధు పాల్గొన్నారు...

# విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ గా కొమ్మాలపాటి చంద్రశేఖర్



రేపల్లె **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్)** :గుంటూరు, బాపట్ల, పల్నాడు 3 జిల్లాల విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ సీఐ -1 గా కొమ్మాలపాటి చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అక్కిసెట్టి శ్రీహరి నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో కొమ్మాలపాటి చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

# నూతన వంగడాల వలన రైతులకు వినియోగదారులకు ప్రయోజనం



రేపల్లె **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** నూతన వరి వంగడాలు వాడటం వలన అధిక దిగుబడి తో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ధాన్యాన్ని అందించవచ్చునని వ్యవసాయ శాఖ డాక్టర్ టి హరిత తెలియజేశారు. సోమవారం మండలంలోని బేతపూడి ఒకటి బేతపూడి రెండు సచివాలయాల పరిధిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు వేస్తున్న బీపీటీ 52 04 రకానికి బదులుగా బిపిటి 28 46 బిపిటి 27 82 రకాలను వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు వీటితో పాటుగా బ్లాక్ రైస్ బిపిటి 28 41 రెడ్ రైస్ బిపిటి 28 58 రకాలను ఉపయోగించడం వలన అధిక దీపంలతోపాటు ఈ రైస్ వాడటం వలన ప్రజలకు మధుమేహం గుండెపోటు క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలియజేశారు అధిక శాతం మంది రైతులు ఈ రకాలను వాడి అధిక దిగుబడులను సాధించి ప్రజలకు మేలు చేయవచ్చునని తెలియజేశారు వ్యవసాయ శాఖ అధికారి ఆరు విజయబాబు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు పండిస్తే అధిక దిగుబడులు తక్కువ ఖర్చుతో సాధించవచ్చునన్నారు సాంకేతిక సూక్ష్మ పరిజ్ఞానాన్ని రైతులు పొందాలని దాని ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వరరావు కార్యదర్శి సిహెచ్ అనూష ఏఈఓ లు హారిక తేజస్విని ప్రసాద్ రాయల్ బాబు తత్తులు పాల్గొన్నారు

# దేశవ్యాప్తంగా కుల జనగణన నిర్వహించాలి



రేపల్లె **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా కులజన గణనపై ప్రచార ఆందోళన చేపట్టమని కుల నిర్మూలన అవగాహన ప్రజల కు కల్పించమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రేపల్లె పట్టణంలోని 18 వ వార్డు అరుంధతి నగర్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బాపట్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార ఆందోళన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా జాయింట్ సెక్రటరీ మేకల ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ వర్తమాన భారతదేశంలో సామాజిక అసమానతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవడానికి తక్షణం దేశవ్యాప్తంగా కుల జనగణన జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమానుషమైన కుల వ్యవస్థను కాపాడుతున్న బ్రాహ్మణిజాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో మహాత్మ జ్యోతిబాపూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ స్థాపించారని అన్నారు. భారతదేశంలో నిచ్చెనమెట్ల కుల వర్ణ వ్యవస్థలో ఉన్న అసమానతలు అస్పృశ్యతాలాంటి దుర్మార్గమైన చర్యలను నిర్మూలించడానికి ఆనాడే మహాత్మ జ్యోతిబాపూలే గారు సత్యశోధక్ సమాజ్ స్థాపించారు కానీ ఈనాటికీ కూడా అంటరానితనం ఇప్పటికీ అలాగే విలయతాండవం చేయడం వలన గ్రామీణ ప్రాంతాలలో దళితులపై దాడులు నానాటికి పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ స్థితిలో సమాజ మార్పుకు కృషి చేస్తున్న విప్లవ సంస్థలు, ప్రజలు , ప్రజాస్వామిక వాదులు కుల అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అసమానతలు లేని, కుల వివక్ష లేని మానవ సమూహాల ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి అన్నారు .అసమానతలకు గురి అవుతున్న ప్రజలను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఉపాధి, విద్యా, వైద్య , ఆర్థికంగా అన్ని సమకూరే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యకర్తలతో పాటు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు తలపల శివలాగులు, భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు ఏ. శ్రీనివాసరావు , పి వై ఎల్ నాయకులు. సాల్మన్, ఇంటి పని వంట పని వార్ల సంఘం సంఘం రేపల్లె ఏరియా నాయకులు పి. తిరుపతమ్మ, వెంకటేశ్వరమ్మ ,మరియమ్మ, పార్టీ సీనియర్ నాయకులు చేవూరు సుబ్బులమ్మ తదితరులు పాల్గొన్నారు...

## ఎక్సెంట్ హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



చొప్పదండి, (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : చొప్పదండి పట్టణంలోని ఎక్సెంట్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విధ్యార్థులు రకరకాల పువ్వులతో బతుకమ్మను తయారు చేసి ఆట పాటలతో సందడి చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే.దేవానంద్ మాట్లాడుతూ. .మన సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను, సంస్కృతి సంప్రదాయల గురించి విధ్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నూరు లో పండుగల పెన్షన్ పంపిణీ కార్యక్రమం.



పొన్నూరు (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమం పొన్నూరు పట్టణంలో మంగళవారం పండుగలా జరిగింది. ప్రభుత్వ సిబ్బందితోపాటు కూటమి శ్రేణులు ఉదయం 5 గంటలకే ఇంటింటికి వెళ్లి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 9, 18 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కూటమి శ్రేణులు పంపిణీ చేశారు.

## ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్గా ఎం శ్రీరాం ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



రేపల్లె (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :నగరం మండలం నగరం నూతన ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా ఎం . శ్రీరామ్ ప్రసాద్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు గతంలో నరసరావుపేటలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ గా బాధ్యతలు నిర్వహిస్తూ సాధారణ బదిలీలు లో భాగంగా నగరం వచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలుపడుతున్న నూతన మద్యం పాలసీ విధానాన్ని అమలు చేయడానికి శక్తిమంచడం లేకుండా కృషి చేస్తానని తెలిపారు నాటుసారా అక్రమ మద్యం నిర్వహించే వారిని ఉపేక్షించేది లేదని అన్నారు...

## అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు



చొప్పదండి, (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :మండలంలోని అర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో, బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, మంగళవారం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను, విద్యార్థినిలు వైభవంగా నిర్వహించుకున్నారు. రంగురంగుల పూలతో పలువురిని ఆకట్టుకునేలా, బతుకమ్మ ఆట పాటలు ఆలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సోదరులకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...

-గౌడ సోదరుల సంక్షేమం కోసమే కాటమయ్య రక్షణ కవచం....

-కల్లుగీత కార్మిక సోదరులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అండంగా ఉంటారు....

- ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్....



రామగుండం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల కోసం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న కాటమయ్య సేఫ్టీ కిట్లతో పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున గౌడన్నలకు తాటి చెట్టు ఎక్కే శిక్షణ తరగతులను ఎక్సైజ్ శాఖ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్.అనంతరం తాటి చెట్టును సేఫ్టీ కిట్టు ద్వారా ఎలా పైకి ఎక్కవచ్చునో ప్రభుత్వం నుండి వచ్చిన ట్రైనర్ ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ తో కలిసి గౌడన్న లకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ మాట్లాడుతూ.. గౌడన్నలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అండగా ఉంటారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ అన్నారు. కాటమయ్య రక్షణ కవచం తాటి చెట్లు ఎక్కడం కోసం సేఫ్టీగా ఉన్నాయని, గౌడ సోదరులు శిక్షణ తీసుకొని చెట్లు ఎక్కాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని గౌడన్నల కోసం చక్కటి ఆలోచనతో కాటమయ్య



కిట్లను అందిస్తు న్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గౌడన్నల కోసం తాటి చెట్లు ఎక్కే పరికరాలను పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఉన్న పరికరాలను వాటి విధివిధానాలను గౌడన్నల కోసం కాటమయ్య రక్షణ కవచం ఏర్పాటుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గీత వృత్తిని నమ్ముకొని తాటి చెట్లు ఎక్కుతు చెట్టు పైననే ప్రాణాలు కోల్పోతున్న గౌడన్నల కోసం ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను అందించి, టెక్నికల్ కిట్టు ద్వారా ప్రాణాలు కోల్పోకుండా ఉండటం జరుగుతుందని ,అలాగే రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధి కోసం ముందు చూపుతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు, ఎక్సేస్ శాఖ అధికారులు , సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ,గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాల్లో పొలం పిలుస్తోంది



నార్పల (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : మండలం పరిధిలోని బొందలవాడ, బి. పప్పూరు గ్రామ పొలాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చీని, అరటి పంటలను సందర్శించి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మాధవి, మండల వ్యవసాయ శాఖ అధికారి చిన్న వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి రాము, మార్కెటింగ్ శాఖ అధికారిని సుశీల, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి....

-టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు,బొంకూర్ శంకర్...



రామగుండం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు.రామగుండం ఎన్టిపిసిలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు,బొంకూర్ శంకర్ ఆధ్వర్యంలో..జరిగిన సమావేశంలో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు పెండింగ్ సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. వీఆర్వో ,అంగన్ వాడి లపై, పనిభారం అధికమైందన్నారు. జోనల్ వ్యవస్థ 317,దీనితో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి.ని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి..



రంగారెడ్డి జిల్లా, (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి. ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి.తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్,రాయదుర్గం,నల్లగండ్ల హుడా కాలనీ,నానక్ రామ్ గుడా లలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ నీ కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి. సానుకూలంగా స్పందించడం జరిగింది.అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్.తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై,చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్.ని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఈఈ దుర్గాప్రసాద్,డిఈ విసాలాక్షి,డీఈ ఆనంద్, ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాయుడు,సీనియర్ నాయకులు సుమన్ తదితరులు పాల్గొన్నారు..

## రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ, పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ కి వినతి పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు....



రామగుండం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,పెద్దపెల్లి జిల్లా బి అర్ ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ , మంథని మాజీ ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ పుట్ట మధు , పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , పెద్దపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని కోరుతూ, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వంలో నేడు ఎన్నికల సహాయంతో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అందరికీ రుణమాఫీ చేస్తామని అందరికీ మాట ఇచ్చి అధికారంలోకి వచ్చారు, ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని ప్రజల పక్షాన బి అర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లు, ఎంపీటీసీ లు, బిఅర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## సాఫ్టాల్ స్టేట్ లెవెల్ పోటీలకు సెయింట్ థామస్ విద్యార్థి ఎంపిక..



పొన్నూరు (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి వివేక్ రాజ్ స్టేట్ లెవెల్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 25వ తేదీన పిట్లవారిపాలెం జడ్పీ పాఠశాలలో జరిగిన అండర్ 19 పోటీలలో ప్రథమ స్థానం పొంది స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రోజ్ థామస్ మంగళవారం మీడియాకి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థికి శిక్షణ అందించిన పి ఈ టి ఉపాధ్యాయుడు అర్జునరావును పాఠశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థులు అభినందించారు.

## భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య



అమరచింత/నర్వ (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : భార్య కాపురానికి రాలేదని భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నారాయణపేట జిల్లా నర్వ మండలం ఎల్లంపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై కురుమయ్య తెలిపిన వివరాల ప్రకారం ఎల్లంపల్లి గ్రామం నర్వ మండలానికి చెందిన అప్పంపల్లీ రఘు (34) 14 సంవత్సరాల క్రితం అప్పంపల్లి సంధ్య తో వివాహం అయినది. వీరికి ఒక కూతురు సంతానం కలదు. భార్యాభర్తలు ఇద్దరు కొంతకాలం అన్యోన్యంగా ఉండేవాళ్లు. గత ఇరవై రోజుల క్రితం కుటుంబ విషయంలో గొడవ జరగడం వల్ల ఆమె తన పుట్టింటికి వెళ్ళిపోయింది.తన భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్థాపం చెందిన రఘు తిరిగి సంసారానికి (కాపురానికి ) రాలేదని కలత చెందాడు. ఈనెల 24వ తేదీన ఉదయం 08:00 గంటల సమయంలో తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో గుర్తుతెలియని పురుగుల మందు ఆత్మహత్యకు పొడి కట్టాడు. రఘు పురుగుల మందు తాగి ఇబ్బంది పడుతున్నాం తో అదే గ్రామానికి చెందిన రాజు ఇతరుల సహాయంతో బాలాజీ న్యూరో ఆసుపత్రి కి తరలించారు. పరిస్థితి విషమించడంతో డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని వెల్ నెస్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కురుమయ్య తెలిపారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



కుకునూరు (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం ఉప్పేరు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరాగం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుండి పలు వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకు నేందుకు సీఎం చంద్రబాబు తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది



అన్నారు. గ్రామ సభలో పెంక్షన్ పంపిణీ కార్యక్రమం చెపట్టారు... వారు ఏర్పాటు చేసినటువంటి గర్భిణీ స్త్రీల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు... వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్....



రామగుండం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : రామగుండం నియోజకవర్గం 7వ. డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, 6వ. డివిజన్ బాల త్రిపుర కిడ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. రాజ్ ఠాకూర్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తిని సూచిస్తుంది బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి, పూలను నీటిలో వదులుతారు. బతుకమ్మ సంబరాలు మన తెలుగు రాష్ట్రంలో సంప్రదాయ పద్ధతిగా మహిళలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటారు.ఇక్కడి స్కూల్ పిల్లలు సంప్రదాయ పద్ధతిలో వారి మధ్యలో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా స్కూల్ ప్రిన్సిపాల్ న్యాతని సాయి లీల , శ్యామ్, స్కూల్ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు ,కార్పొరేటర్ వెగోళపు రమాదేవి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్, కంకణాల మౌనిక రాజు, బాదం వసంత, ఆరీఫ్,సతీష్,విశాల్,వినోద్,అక్బర్, ఓదెలు, రంజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.



చొప్పదండి,(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ప్రధానో పాధ్యాయురాలు అందుర్తి లత బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మను రంగురంగుల, తిరొక్క పూలతో పేర్చి తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సార్ మాట్లాడుతూ..తెలంగాణ సంప్రదాయాలను, ఆచారాలను, పద్ధతులను, సంస్కృతులను చాటిచెప్పే ప్రాచీన పండుగ అని చిన్న, పెద్దా అనే బేదా భావాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కోడూరి నాగరాజు సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత ,సిరి చందన ,కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, అరుణ, సంజన, అనూష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ కె లక్ష్మీ మంగ ను అక్రమ తొలగింపు నిరసనగా గత ఐదు రోజుల నుండి విధులు బహిష్కరించి ఆశ వర్కర్లు



టీ నర్సాపురం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి. నర్సాపురం పిహెచ్సి లో పనిచేస్తున్న ఆశా వర్కర్ కు మద్దతుగా ఆందోళన చేస్తున్నారు దానిలో భాగంగా ఈరోజు టీ నర్సాపురం గ్రామంలో ఎండిఓ ఆఫీస్ కార్యాలయం ధర్నా శిబిరం నుండి గ్రామంలో ర్యాలీ చేసుకుంటూ అంబేద్కర్ సెంటర్ వద్దకు చేరుకొని మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారికి మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు పాల్గొని మద్దతు తెలిపారు ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలతో స్థానిక పిహెచ్సిలో మెడికల్ ఆఫీసర్ ఎంఎల్హెచ్పి నాగబాబు ఆశా వర్కర్ను వేధించి అన్యాయంగా తొలగించారని జిల్లా అధికారులు సైతం వారి వాదనే విని ఏకపక్షంగా తొలగించారన్నారు ఇటీవల డిఎం అండ్ హెచ్ ఓ ను యూనియన్ మళ్లీ రీఅక్వైరీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు కానీ నేటి వరకు విచారణ ప్రారంభంగా పోవడం విచారకరమన్నారు ఆవేదనతో లక్ష్మీమంగకు మద్దతుగా పిహెచ్సి పరిధిలోని 46 మంది ఆశాలు విధులు బహిష్కరించి ఆమెకు మద్దతుగా నిరసనలలో పాల్గొంటున్నారన్నారు నిన్నటి



నుండి చుట్టుపక్కల మండలాల్లోని ఆశా కార్యకర్తలు వందలాదిమంది టీ నర్సాపురం చేరుకొని ఆశ వర్కర్ కి మద్దతుగా ఆమెకు న్యాయం చేయాలని నిరసనల్లో పాల్గొంటున్నారని తెలిపారు ఈ ఉద్యమం జిల్లా స్థాయికి విస్తరించక ముందే జిల్లా ఆఫీసర్లు తక్షణమే ఆమెకు న్యాయం చేయాలని ఎమ్మెల్ హెచ్ పి నాగబాబును సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు స్థానిక అధికార పార్టీ ప్రతినిధులు ఒత్తిడి చేసి లక్ష్మీ మంగను అన్యాయంగా తొలగించారని ఆమె స్థానంలో వేరే ఆశా వర్కర్ ను నియమించారని దానికి జిల్లా స్థానిక మెడికల్ అధికారి లింగిపోయి ఎలాంటి ప్రభుత్వ ప్రొసీజర్ పాటించకుండా లక్ష్మీ మంగకు అన్యాయం చేశారని అన్నారు తక్షణమే ఆయన విధుల్లోకి తీసుకోకుంటే జిల్లా స్థాయి ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు స్థానిక పిహెచ్సి ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

## తెలంగాణ గౌరవ ప్రతీక బతుకమ్మ

: వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రం అనగానే మొట్టమొదటిగా అందరికీ గుర్తొచ్చేది బతుకమ్మ, అలాంటి బతుకమ్మ సంబరాలను తెలంగాణ మహిళలు ఎంతో ఘనంగా జరుపుకుంటారని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలకు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి చైర్ పర్సన్ బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల( ఏ ఏ బి సి )చైర్మన్ విజయలక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వీరేశం, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల కు స్టీలు బల్లల, బీరువా వితరణ:



వేటపాలెం (అక్టోబర్ 01 జనం రిపోర్టర్) : మండల పరిధిలోని అక్కయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కు ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చీరాల క్షీరపురి లయన్స్ క్లబ్ మాజి అధ్యక్షులు లయన్ ఐతా రవీంద్రనాథ్ కుమారుడు రామ కృష్ణ మధ్యాహ్న భోజన నిమిత్తం పాఠశాల వినియోగార్థం రెండు స్టీలు బల్లలు, పాఠశాల రికార్డులు భద్రపరచు నిమిత్తం ఒక ఇనుప బీరువాను మంగళవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రవీంద్రనాథ్ కుటుంబీకుల దాతృత్వాన్ని అభినందిస్తూ దాతలు యిచ్చిన ప్రతి వస్తువును జాగ్రత్తగా వినియోగించు కోవాలని సూచించారు. చాలా కాలం లయన్స్ క్లబ్ ఆఫ్ చీరాల క్షీరపురి లో 2013-14 సెక్రటరీ గా పనిచేయడం ఆ సమయంలో క్లబ్ కి 14 అవార్డులు వ్యక్తి గతంగా "అవుట్ స్టాండింగ్ బెస్ట్ సెక్రటరీ" అవార్డు పొందిన ఆ నాటి సంఘటనలను గుర్తు చేశారు. బద్రిరెడ్డి ఆనాటి నుండి ఉన్న ఆ చనువు తోనే ఈ పాఠశాల కు బల్లలు, బీరువా ఇవ్వడం చాలా ఆనందం గా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, జయరావు శ్రీనివాసులరెడ్డి, అనురాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం ఖమరున్నిసా బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

# బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి డబ్బులు రికవరి చేయొద్దు....

యాజమాన్యమే కంపెనీ కి వచ్చిన లాభాల్లో నుంచి బడా ఖానా ఏర్పాటు చేయాలి.....

ఏఐటియుసి పోరాటాల వల్లనే కార్మికుల కు హక్కులు.

గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్ లు....





రామగుండం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** సింగరేణి లో బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి ఎలాంటి డబ్బులు రికవరీ చేయొద్దని, యాజమాన్యమే కంపెనీ కి వచ్చిన లాభాల్లో నుండి దసరా పండుగ సందర్భంగా బడా ఖానా ఏర్పాటు చేయాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి లాభాలు వచ్చిన సందర్భంగా వాటా ప్రకటన చేసిన సంధర్బంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సింగరేణి కి లాభాలు వచ్చినందున, కార్మికులు అంతా కలిసి బడా ఖానా ఏర్పాటు చేసుకోండని అంటే, చేయండని గుర్తింపు సంఘం గా సరే అన్నామని, కానీ యాజమాన్యం బడా ఖానా పేరు తో కార్మికుల వేతనాల నుండి 300 నుండి 500 వరకు రికవరీ చేయడాన్ని ఏఐటియుసి వ్యతిరేకిస్తుందని వారు పేర్కొన్నారు. ఒకవేళ రికవరీ ఐతే అట్టి డబ్బులు కార్మికుల కు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగిందని, దీని వల్ల గుర్తింపు సంఘం ఏఐటీయుసి ప్రాదాన్యత ను గుర్తించకుండా, యాజమాన్యం అవినీతి కి తెరలేపిందని వారు ఆరోపించారు. యాజమాన్యం రాజకీయ జోక్యాన్ని, అవినీతి ని అరికట్టాలని, లేకుంటే ఏఐటియుసి అవినీతికి, రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి లో గుర్తించిన కొత్త మైన్స్ కు అనుమతులు ఇవ్వాలని, అందుకు కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, లేకుంటే తెలంగాణ లో సింగరేణి మనుగడ కొనసాగడం ప్రశ్నార్థకమని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి పోరాటాల వల్లనే లాభాల్లో వాటా, దీపావళి బోనస్ హక్కులను సాధించడం జరిగిందని, ఏ ముఖ్యమంత్రో, ప్రధాన మంత్రో సింగరేణి కార్మికులకు ఇవ్వలేదని వారు అన్నారు. లాభాల్లో వాటా ప్రకటన పై తెలిసి, తెలియని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు చేయడం సిగ్గు చేటని, వాస్తవాలు తెలుసుకోకుండా కార్మికుల ను తప్పుదోవ పట్టించడం సరైంది కాదని వారన్నారు. సింగరేణి లో నిజాయితీ గల అధికారులను వేదింపులకు గురి చేస్తూ, యాజమాన్యం అవినీతిని ప్రోత్సహిస్తుందని, దీనిని మానుకోవాలని వారు సూచించారు. సంస్థ పది కాలాల పాటు మనుగడ కొనసాగాలంటే కొత్త గనులు ప్రారంభించాలని, అధిక కాంట్రాక్టీకరణ వల్ల సంస్థ కు నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇటీవల ఓసిపి 5 లో, ఎల్లందులో ప్రైవేటు వారు సమ్మె చేయడం వల్ల ఉత్పత్తి ఐన బొగ్గు సరఫరా నిలిచిపోయిందని వారు తెలిపారు. యాజమాన్యం ఇప్పటికైనా అధిక కాంట్రాక్టకరణకు ప్రాధాన్యత ఇవ్వకుండా కంపెనీ చే బొగ్గు ఉత్పత్తి, సరఫరా ఉండాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి - గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఏఐటీయుసి నాయకులు,ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కందుకూరి రాజారత్నం,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు బలుసు రవి, సిర్ర మల్లికార్జున్, వేముల అశోక్, వొన్నాల లక్ష్మి నారాయణ, పొన్నాల వెంకటయ్య, బండారి శ్రీనివాస్, మడ్డి కిరణ్, నంది నరేశ్, సురేష్, రాజేష్, మామిడి కుమార్, ఎర్రగొల్ల చేరాలు,పడాల కనకరాజు, రాజేశ్వరరావు,సిర్ర మైసయ్య, చెప్యాల మహేందర్ రావు, సుదర్శన్, మోర సమ్మయ్య, కలవల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందించిన స్వచ్ఛంద సేవా సంస్థ



చింతలపూడి **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ గత వారం రాఘవపురం లో జరిగిన అగ్నిప్రమాదం లో నష్టపోయిన సి హెచ్ వెంకట నాగరాజు కు ? 5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఇంట్లో గాస్ సిలిండర్ పేలడం వలన ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇంట్లో సామగ్రి, గుమ్మాలు, గోడలు ధ్వంసం అయ్యాయి. ఈ కార్యక్రమంలో రాఘవపురం మాజీ సర్పంచ్ ఎం. వెంకట్రామయ్య, మానవత చింతలపూడి శాఖ ఛైర్మన్ ఎ. అప్పారావు, కన్వీనర్ కె.నాగ చిన్నారావు, కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, పి. సుబ్బారావు, ఎం. అనిల్, వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఎంఎల్ బరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన...



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలోని సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ గోవిందపురం గ్రామంలో ఉన్న గిరిజనులు అందరికీ కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా నివస స్థలం ఉండి గృహం నిర్మించుకునే గిరిజనులకు 10 లక్షల రూపాయలను హౌసింగ్ లోన్ ప్రకటించాలన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలం లేని వారందరికీ ఇళ్లస్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య నిర్మూలనకు చర్యలు చేపట్టి, గ్రామంలో పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలన్నారు. పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు హక్కులు కల్పించాలన్నారు. జిల్లాలో ఈనం భూములు సాగు చేసుకుంటున్న వారికి హక్కు కల్పించాలన్నారు. ముఖ్యంగా గోవిందపురం గ్రామంలో ఉన్న గిరిజనులను ఏజెన్సీలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జక్కంపూడి రాజు, నాగులపల్లి అచ్చారావు, నాగులపల్లి రమణ, వినపర్తి నాగ శేషు, కోరుకొండ వెంకన్న , సోంబత్తుల నూక రత్నం, పందిరి ప్రసాద్, కొండపర్తి అర్జునుడు తదితరులు పాల్గొన్నారు...

## కేటీఆర్ పై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం.

ఇందిరమ్మ రాజ్యం అంటూనే గూండాగిరిని ప్రోత్సహిస్తున్నరు..




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** రేవంత్ పాలన ఎమర్జెన్సీని తలపిస్తుంది. పేదలకు అన్యాయం చేస్తే ప్రభుత్వం అంతు చూస్తాం. భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసి నిర్వాసితులను కలిసేందుకు వెళ్తున్న కాన్వాయ్ పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటంపై బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే కాంగ్రెస్ కార్యకర్తలను ఉసి గొల్పుతున్నారన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. మూసి నిర్వాసితుల పక్షాన భారాస నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాటాకు చప్పుళ్లకు భారాస భయపడదని అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. పేదలకు సాయం చేసేందుకు ప్రభుత్వాలు ఉంటాయని, కానీ రేవంత్ రెడ్డి పేదల పొట్టగొడుతున్నారన్నారు. కూడే కాదు గూడు కూడా లేకుండా చేసే కుట్రలు రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలను ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్లాన్ చేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి ధారాదత్తం చేసేందుకు పేదలను రోడ్డు పాలు చేసేలా నియంత పోకడను అవలంభిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చే కుట్రలను మానుకోకపోతే అంతు చూస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఓటు వేయలేదన్న అక్కసుతో వారిపై బుల్డోజర్లను దించుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్ ప్రజలు అంటే రేవంత్ రెడ్డికి కోపం ఎందుకని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను కేటీఆర్ కాన్వాయ్ పై ఉసి గొల్పి దాడులు చేయిస్తున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. కేటీఆర్ ఎప్పుడూ పేదల పక్షమేనని స్పష్టం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. భారాస పేద ప్రజలకు అండగా నిలుస్తుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు..

## రామగుండం నగరపాలక సంస్థ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దసరా అడ్వాన్స్ 10వేల రూపాయలు చెల్లించే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలి...

-పారిశుద్ధ్య కార్మికులందరికి పే స్లిప్స్ ద్వారా జీతాలు ఇవ్వాలి....

-అదనపు కలక్టర్ అరుణ శ్రీ ని కోరిన డిహెచ్పిఎస్ నాయకులు....





రామగుండం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** రామగుండం నగరపాలక సంస్థ లోని పనిచేస్తున్న దాదాపు 448 మందికి పైగా నిరంతరం 50 డివిజన్లో కష్టపడుతు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వాటర్ సెక్షన్, కంప్యూటర్ అపరేటర్లు, జనరల్ సెక్షన్, బిల్ కలెక్టర్ ల తో పాటు ఇతర సిబ్బంది దాదాపు 122 మందికి పైగా పనిచేస్తున్న వారికి దసరా అడ్వాన్సా 10వేల రూపాయలు అడ్వాన్స్ చెల్లించాలని, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) పక్షాన జిల్లా అదనపు కలెక్టర్ ,లోకల్ బాడీస్, రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ అరుణ శ్రీ ని, రామగుండం శాసన సభ్యులు గౌరవ మక్కాన్ సింగ్ ని కోరడం జరిగిందన్నారు.అనంతరం డిహెచ్పిఎస్ జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య లు మాట్లాడుతూ, సమాజం నిద్ర లేవక ముందే నగరంలోని ఆయా ప్రాంతలలో పారిశుద్ధ్య కార్మికులు దృడ సంకల్పంతో రోడ్లన్నీ శుభ్రం చేస్తూ, ప్రజల ఆరోగ్య, పారిశుద్ధ్య పరిరక్షణలో నిత్యం సేవలు అందిస్తున్నారని, వారు సేవలు అభినందనుయం అని, వారు ఒక గంట పాటు పారిశుద్ధ్య కార్మికులు తమ దినసరి బాధ్యతలకు విశ్రాంతి ఇస్తే అప్పుడు వారి విలువ ఏంటో మనకి తెలుస్తుందని, వారి సేవలను గౌరవించడం మానవ ధర్మం అని తెలియజేస్తున్నాము అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వారి అభివృద్ధికి సహకరించాలని, కావున తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పండగ అయినటువంటి దసరా పండగ సందర్భంగా పారిశుద్ధ కార్మికులందరికీ దసరా అడ్వాన్సుగా పదివేల రూపాయలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులందరికీ పేస్లిప్స్ అందజేయాలని, వారికి జీతం ఎంత వస్తుంది ఎంత కట్ అవుతుంది...? దేనికోసం ఎంత కట్ అవుతుంది అనేది కార్మికులకు తెలిసి ఉండాలని, అదేవిధంగా పేస్లిప్స్ అందిస్తే వారికి వారి కుటుంబాల అవసర నిమిత్తము, వారి అవసరాల కొరకు బ్యాంకుల ద్వారా పర్సనల్ లోన్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, కావున పారిశుద్ధ కార్మికులందరికీ పే స్లిప్స్ అందజేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పారిశుద్ధ కార్మికుల అవసరాల నిమిత్తం వారి భద్రత కొరకు 2020 సంవత్సరం నుండి కార్మికులందరూ సొసైటీ గ్రూపు ఏర్పాటు చేసుకొని, డబ్బులను పొదుపు చేసుకున్న సందర్భంలో దాని లెక్కలు తెలియక అనేక రకాలుగా కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ అక్టోబర్ మాసంలో సొసైటీ గ్రూపు రద్దుచేసి, నూతనంగా ఎన్నికలు నిర్వహించి, సొసైటీ గ్రూపులో ఉన్నటువంటి నిధులపై ఒక శ్వేత పత్రం విడుదల చేసి, ప్రతి ఒక్క కార్మికుడికి, కర్మికురాలికి నిధులపై లెక్క తెలియాల్సిన అవసరం ఉందని, దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) పక్షాన అధికారులను కోరడం జరిగిందన్నారు. లేని యెడల దశలవారి ఆందోళనలు తప్పవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం....



రామగుండం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ప్రతి నెల ఒకటో తేదీని బంద్ గా పాటిస్తూ ఈరోజు టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం స్థానిక ఎన్టిపిసి ప్రాంతానికి చెందిన సీనియర్ మెకానిక్ వాజిద్ భాయ్ గత నాలుగు నెలల కిందట నుంచి, కంటి సమస్యతో బాధపడుతూ షాప్ ఓపెన్ చేయలేక వర్క్ చేయలేని స్థితిలో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో ,తనకు టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ లో ఉన్న తోటి మెకానిక్ సభ్యులు గొప్ప మనసుతో, దయాగుణంతో వారికి తోచిన సహాయాన్ని అందించారు. అందించిన ఆర్థిక మొత్తం 9,300 లను అసోసియేషన్ కమిటీ సభ్యుల చేతి మీదుగా వారికి అందజేయడం జరిగింది. ఈ సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఐదింటికే చేతికి పింఛన్



నార్పల **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అధికారులు ఉదయాన్నే పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నారు. ఉదయం 5 గంటలకే లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని అందించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీవో దివాకర్ పర్యవేక్షించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సారా బట్టీలుని ధ్వంసం చేసిన పోలీసులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట , **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** జగ్గంపేట మండలం మలిశాల గ్రామ శివారున అక్రమంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం ఎస్సై రఘునాధరవు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారు చేసేందుకు డ్రమ్ములలో నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటని ధ్వంసం చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 5 (ఐదు) లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని ఎస్సై రఘునాధ రావు తెలిపారు.

## జగ్గంపేటకు చేరుకున్న దివ్యాంగుల ఉపకరణాలు

అక్టోబర్ ఏడో తేదీన పంపిణీ కి రంగం సిద్ధం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీలో గల శ్రీమతి జ్యోతుల మణిమ్మ కళ్యాణ మండపానికి విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) ఉపయోగించుకునే ఉపకరణాలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతులు అధ్యక్షులు మండపాక అప్పన్న దొర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అలిమ్కో సంస్థ సహకారంతో ఆగస్టు మూడో తేదీన జగ్గంపేటలో నిర్వహించిన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరంలో గుర్తించిన బ్యాటరీ ట్రై సైకిళ్లు, ట్రై సైకిల్లు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి దివ్యాంగుల ఉపకరణాలు జగ్గంపేట చేరుకున్నాయని అక్టోబర్ 7వ తేదీన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా దివ్యాంగులకు ఈ ఉపకరణాలను అందించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరిని ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అనడానికి నిదర్శనం ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం లో 550 మందికి విభిన్న ప్రతిభావంతులకు వివిధ ఉపకారణాలు అందించేందుకు ఎమ్మెల్యేగా గెలిచిన నెలరోజుల కాలవ్యవధిలోనే శిబిరం ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఉపకరణాలు అందిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, దివ్యాంగులు అందరూ రుణపడి ఉంటామని అప్పన్న దొర తెలియజేశారు. జగ్గంపేట పాత కొత్త ఎండిఓలు, వసంత కుమార్, చంద్రశేఖర్ జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ రాజన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉప్పలపాడు మేడిపోయిన శ్రీను బ్రదర్స్ ఆర్థిక సహాయం డొక్కా సీతమ్మ క్యాంటీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట , **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహించారు. నేడు ఈ ఉచిత క్యాంటీన్ కు ఉప్పలపాడు గ్రామస్తులు మేడిబోయిన గోవిందరాజులు సత్యవతి (లేటు) దంపతుల కుమారులు మేడిబోయిన శీను బ్రదర్స్ ఆర్థిక సహాయంతో జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ పేరుగాంచిందని అన్నారు. ప్రతిరోజు ఎంతోమందికి అన్నదానం స్వయంగా డొక్కా సీతమ్మ నిర్వహించేదని అన్నారు. ఆ మహాతల్లి అడుగుజాడల్లో పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రతి మంగళవారం తమ వంతు బాధ్యతగా ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, అంకం ఓం కృష్ణ, దూది బ్రదర్స్, తలాటం సూరిబాబు , అడబాల బాబురావు ,మాదారపు వీరబాబు మరిసే రామకృష్ణ, దొడ్డ శ్రీను, సూరపురెడ్డి నరేష్ ,రేవూరి శ్రీనివాస్, బచ్చల రాజు, సుంకర శ్రీనివాస్ , అడబాల వీరబాబు, దాడి మణికంత, గొలగాని లోవరాజు, రాజనాల శ్రీను ,జట్ల భద్ర జన సైనికులు పాల్గొన్నారు.

## నవాబుపేట మండల కేంద్రంలోని.. శ్రీ విజ్ఞాన్ విద్యానికేతన్

-విద్యాసంస్థల్లో ఘనంగా చిన్నారులబతుకమ్మ సంబరలు

-శ్రీవిజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** నవాబుపేట మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల అయినటువంటి శ్రీ విజ్ఞాన్విద్యానికేతన్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి పాల్గొని ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు.విద్యర్థినులు పూలతో బతుకమ్మలను పేర్చి చుట్టూ చేరి పాటలు పాడుతూ నృత్యాలు చేసారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాదిస్తు,పూలనుపూజిస్తు, తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మహీళలంత ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.స్త్రీ శక్తిని గౌరవించే పండుగ బతుకమ్మ అని తొమ్మిది రోజుల పాటు తెలంగాణ లో వైభవంగా నిర్వహించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు......



కాకినాడ జిల్లా, గండేపల్లి, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒకటవ తారీఖున జరుగుతున్న పింఛన్ల జాతర కొనసాగుతుంది. అక్టోబర్ నెలకు సంభందించిన పింఛన్లలను గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామం నందు గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు అట్టహసంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు లేకపోయినా ఒకటో తారీఖునే సచివాలయ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి పించన్లను పంపిణీ కార్యక్రమం కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలను కూడా తొందరలోనే ప్రారంభిస్తామని ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందిస్తున్న ఈ ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచే కీర్తించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినేని రామకృష్ణ, అక్కినేని సురేంద్ర, బోళ్ళ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపురంలో పింఛన్ల పంపిణీ చేయుచున్న టీడీపీ నాయకులు...



చాట్రాయి, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా చాట్రాయి మండలం పర్వతాపురం గ్రామంలో అక్టోబర్ ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో సచివాలయం అధికారులు, గ్రామ టిడిపి నాయకులు గ్రామ టిడిపి అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, టిడిపి మాజీ అధ్యక్షులు బూబత్తుల చెన్నారావు, పర్వతాపురం బూత్ ఇన్చార్జ్ ఉయ్యాల దిలీప్, టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి ప్రభాకర్, చీపు. మల్లేశ్వరరావు,బయగాని.మల్లిఖార్జున రావు, టిడిపి పార్టీ సెక్రటరీ కే రవి మిద్దే మురళి మిద్దె.సాంబశివరావు, బొర్రా. రామకృష్ణ, జనసేన నాయకులు విష్ణు, కె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన అంబేద్కర్ యూత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** నవాబుపేట మండల కేంద్రంలోని తిమ్మారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకుస్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్లు అందించడమైనది అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రకాశం మాట్లాడుతూ. గతంలో పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉండి విద్యార్థులకు విద్య బుద్ధులు ఎన్నో నేర్పి విద్యపై పూర్తి గా అవగానే నేర్పిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన శుభ సందర్భంగా వారిని పాఠశాలకు ఆహ్వానించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శశి కలధర్ సన్మాన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ అందించడం జరిగింది, హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారుసందర్భంగా విద్యార్థులకు అంబేద్కర్ యూత్ సభ్యులు, పంచాయతీ మాజీవార్డ్ మెంబర్ మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు కరుణా, వెంకటేష్.నాగరాజ్, కృష్ణా, వెంకటేష్, రాజేందర్, ప్రశాంత్, ధానెల్,మహేష్,జగన్,నర్సింలు, నంబయ గ్రామ పెద్దలు యువతి యువకులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయిన గురుకుల విద్యార్థి




హుజురాబాద్ నియోజకవర్గం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 10 వ తరగతి చదువుతున్న గోపీచంద్ మూడు నుండి 5వ తారీఖు వరకు మహబూబ్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి హాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గోపీచంద్ ను పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య ఎస్ వి పి రామ్ సింగ్ గారు పీడీ జగదీష్ పి ఈ టి సుమన్ ఉపాధ్యాయ బృందం అభినందించారు

# సింగరేణిలో మారుపేర్ల సమస్యను ఎదుర్కొంటున్న కార్మిక డిపెండెన్స్....



రామగుండం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** సింగరేణిలో మారుపేర్ల సమస్యను ఎదుర్కొంటున్న కార్మిక డిపెండెన్స్ మంగళవారం అర్జీ -3 జిఎం ఆఫీస్ నందు శాంతియుత నిరసనను చేపట్టారు, ఆర్జీ 3 జిఎం కి మెమొరాండం అందజేసి తమ సమస్యలను పరిష్కరించాలని ,తమ పై అధికారులకు అందించాలని కోరుకోవడం జరిగింది. వెంటనే ఆర్ ఎల్ సి ఒప్పందం ప్రకారం మారుపేర్ల సర్కులర్ విడుదల చేయాలని కోరారు. ఇట్టి ధర్నాలో లక్క శ్రావణ్, పొన్నం వెంకటేష్, తిరుమల శ్రీనివాస్, గాడిచెర్ల వెంకట్ స్వామి, బుగ్గా అరుణ్ కుమార్, రంజిత్, పొన్నం బాలు గౌడ్, నవీన్, పి హరీష్, సునీల్ రెడ్డి, సంకీర్త, తదితరులు ఇటీ శాంతియుత ధర్నాలో పాల్గొనడం జరిగింది.



# శ్రీ కోదండ రామాలయంలో ఓం నమో నారాయణ మంత్ర పఠనం.



పొన్నూరు **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** జనసేన పార్టీ ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లోని తెలగాపాలెం శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం ఓం నమో నారాయణ మంత్ర పఠనం జనసేన శ్రేణులు జరిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, హిందూ మహిళా భక్తులు పాల్గొన్నారు.

# కండక్టర్ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన.



ఏలేశ్వరం, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ఏలేశ్వరం ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న ఎన్ శ్రీనివాసరావు అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని మూడు యూనియన్ల కార్మికులు జేఏసీ గా ఏర్పడి మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్, ఎన్ ఎం యు అసోసియేట్ కార్యదర్శి ఎన్ పి రావు, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ పి రావు లు మాట్లాడుతూ ఏలేశ్వరం డిపో మేనేజర్ కండక్టర్ శ్రీనివాసరావును అక్రమంగా సస్పెండ్ చేశారన్నారు. శ్రీనివాసరావు సస్పెన్షన్ లో ఎటువంటి మార్గదర్శకాలు పాటించకుండా సోమవారం సస్పెన్షన్ ఆర్డర్ ఇచ్చారన్నారు. డిపోలో బస్సులు అద్వానం గా ఉన్న, రోడ్లు అద్వానంగా ఉన్న అంకితభావంతో పనిచేస్తున్న కార్మికుల చిన్న పొరపాట్లకు కూడా సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఆర్టిడి కార్మికుల ఉద్యోగ భద్రత చట్టం 1/2019 కి వ్యతిరేకంగా సొంత నిర్ణయం తీసుకొని కండక్టర్ ని సస్పెండ్ చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సస్పెండ్ చేసిన కండక్టర్ ని వెంటనే విధులకు తీసుకోవాలని మూడు సంఘాల జేఏసీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కే రవి, గ్యారేజీ చలం, అప్పలరాజు, కే ఎస్ కే రావు, ఏ వి ఎన్ రావు,పి అనురాధ, బి సి హెచ్ శ్యామల, డి విజయ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలి: ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** విద్యార్థినిలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలతో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై, సమాజంలో జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొందరు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడడం, ఆన్ లైన్ గేమ్స్ కు ఏడిక్ట్ అవటం, జూదాలకు అలవాటు పడటం వంటివి జరుగుతుంటాయని, వీటివల్ల ఆర్థిక నష్టం జరిగి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుంటారని అటువంటి వారికి దూరంగా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాఠశాల సమీపంలో గాని ఎక్కడైనా మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉపాధి అవకాశాలు...

## -రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ చొరవతో పిసి పటేల్ కంపెనీలో ప్రభావిత ప్రాంతాల యువతకు ప్రాధాన్యత...

## -ఎమ్మెల్యే కృషి... కాంగ్రెస్ నాయకుల పట్టుదల ఈ ప్రాంత అభివృద్ధికి పెద్ద పీఠ...



రామగుండం **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** రామగుండం సింగరేణి సంస్థ ఆధీనంలో కొనసాగుతున్న ప్రైవేటు పిసి పటేల్ కంపెనీలో స్థానికులకు 80 శాతం ఉపాధి కల్పించాలనే డిమాండ్ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ప్రభావిత ప్రాంతాల యువకులు ఆందోళనకు దిగారు. రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో గత 13 రోజుల నుంచి తీవ్ర ఆందోళన బాట పట్టారు. దీంతో దిగివచ్చిన పీసీ పటేల్ కంపెనీ యాజమాన్యం సింగరేణి జీఎం లలిత్ కుమార్, మరోవైపు కాంగ్రెస్ నాయకుల పట్టుదలతో మంగళవారం జీఎం కార్యాలయంలో సుదీర్ఘంగా జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో గుజరాత్ కు చెందిన కాంట్రాక్టు కార్మికులు తిరిగి సొంత ప్రాంతాలకు వెళ్లగా ,స్థానికంగా ఉన్న యువతకు 50 మందికి మొదటగా ఉపాధి అవకాశాలు కల్పించారు. అదేవిధంగా దశలవారీగా 200 మందికి ఉపాధి కల్పించేందుకు పిసి పటేల్ కంపెనీ ప్రతినిధులు అంగీకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ప్రభావిత ప్రాంతాల యువకులు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కాలుష్య కోరల్లో మగ్గుతున్న యువతకు జీవనోపాధి కరువు కావడంతో పట్టువదలని విక్రమార్కుడిలా, గత 13 రోజుల నుంచి ఎమ్మెల్యే చొరవ తీసుకొని స్థానికులకు 80% ఉపాధి కల్పించే విధంగా చేశారు. అంతేకాకుండా 13 రోజుల సమ్మె కాలానికి సంబంధించి కాంట్రాక్టు కార్మికులకు పని దినాలుగా గుర్తించారు. దసరా పండుగ బోనస్ గా 5, 000, అడ్వాన్స్ గా మరో 5000, అలాగే హెల్పర్లకు 2, 500 ఇస్తామని పీసీ పటేల్ కంపెనీ ప్రకటించింది. దీంతో సమస్య పరిష్కారం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అయింది. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే చొరవతో చర్చలు విజయవంతం అయ్యాయని తెలిపారు. అదే విధంగా భవిష్యత్తులో అర్హులైన నిరుద్యోగులకు వాల్వో యంత్రం డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తామని... తద్వారా స్థానికంగానే ఉపాధి అవకాశం లభిస్తుందని అన్నారు. అదేవిధంగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని ప్రభావిత ప్రాంతాల యువతను కోరారు. ఎమ్మెల్యే కృషి, పట్టుదలతో సమస్యలు పరిష్కరించడం పట్ల సంతోషంగా ఉందని ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఎమ్మెల్యే చొరవతో ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.



# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీవిద్య విద్యార్థుల ప్రతిభ



ఏలేశ్వరం, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** విద్యార్థుల్లో నిగూఢంగా దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఏలేశ్వరం శ్రీవిద్య విద్యాసంస్థల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి మండల ఫస్ట్ గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జి శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొన్నారు. తమ పాఠశాల 8వ తరగతి విద్యార్థి జి శాంతి వర్ధన్,9 వ తరగతి విద్యార్థిని షేక్ సన,10 వ తరగతి విద్యార్థి వి హరిప్రియ ల బృందం 40 మార్కులకు గాను 32 మార్కులు సాధించి మండల ఫస్ట్ గా నిలిచారన్నారు. వీరు దసరా సెలవులు అనంతరం నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టి.వి నాయుడు, ప్రిన్సిపల్ టీ దమయంతి, ఏ చైతన్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

# నూతన శోభతో సూర్య లంక మెరైన్ స్టేషన్.



బాపట్ల **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు సూర్య లంక మెరైన్ పోలీసు స్టేషన్ లో కొత్తగా భాద్యతలు చేపట్టిన సి ఐ లక్ష్మా రెడ్డి స్టేషన్ పరిసరాల రూపురేకులు మార్చుచున్నారు. బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు నియోజకవర్గంలోని కర్లపాలెం పిట్టలవానిపాలెం బాపట్ల బాపట్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు సూర్యలంక తీరంలోని స్టేషన్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల బదిలీపై వచ్చిన సూర్య లంక మెరైన్ సిఐ లక్ష్మారెడ్డి నీ పిలిపించి స్టేషన్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. దీంతో మెరైన్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు పర్యావరణాన్ని రక్షించేందుకు మొక్కలు నాటి పెంచాలని, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, త్రాగు బోతులను సముద్రం లోనికి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆదేశించారు తక్షణమే స్పందించిన సిఐ లక్ష్మారెడ్డి తమ సిబ్బందితో కలిసి స్టేషన్ లోని పరిసరాలను పరిశుభ్రం చేయించడంతోపాటు చిన్న చిన్న మరమత్తు పనులను చేయించు చున్నారు. అంతేకాక స్టేషన్ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కావూరి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలతో భవిష్యత్తులో ఫలసాయాన్ని అందించే కొబ్బరి, జామ, నేరేడు వివిధ మొక్కలు నాటి మెరైన్ స్టేషన్ రూపురేఖలను మార్చారు. స్టేషన్ సమీపంలో గొంతులు ఏర్పడడంతో బుసక మట్టిని ఏర్పాటుచేసి నేలను చదును చేయించారు. ఇప్పటివరకు అడవిని తలపించిన మెరైన్ స్టేషన్ ప్రాంతం ఒక్కసారిగా పర్యాటకానికి నిదర్శనంగా మారడంతో పర్యాటకులు సైతం శభాష్ అంటున్నారు.

# ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ

## ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రత్తిపాడు, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖ వరం మండలం కత్తిపూడిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సచివాలయ సిబ్బంది , ఎన్డీఏ శ్రేణులతో కలిసి పింఛన్ దారులకు పెన్షన్ పంపిణీ చేశారు. వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు , మరియు ఇతర పెన్షన్ దారులకు ఎమ్మెల్యే స్వయం గా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది అని , పెన్షన్ టైం కి ఇస్తున్నారా అని పెన్షన్ దారులను ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా అడిగి తెలుసుకొన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వచ్చి గతంలో కంటే మెరుగ్గా , వేగంగా పెన్షన్ ఇస్తున్నారు అని, చంద్రబాబు ప్రభుత్వ పనితీరు బాగుంది అని పలువురు పింఛన్ దారులు ఎమ్మెల్యే కి తెలిపారు. ఒక్కరోజు లోనే (ఒకటో తేదీ )నియోజకవర్గ వ్యాప్తంగా 100% పెన్షన్ విజయవంతం గా పంపిణీ చేస్తున్న సచివాలయ సిబ్బందిని ప్రతీ ఒక్కరూ అభినందించాలి అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమం లో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు..

# భారీ వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** నవాబుపేట మండల పరిధిలో గత మూడు రోజుల నుండి భారీ వర్షం పడుతున్న శుభ సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రజలంతా భారీ వర్షం పడుతున్న శుభ సందర్భంగా విద్యుత్ స్తంభాలను, పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. ఈరోజు నుండి పాఠశాలలకు సెలవు ఇచ్చిన సందర్భంగా పిల్లలను బాగుపూరుల దగ్గరికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు విద్యార్థులు పాఠశాలలకు సెలవు వచ్చిన సందర్భంగా ఊర్ల నుండి ఎక్కడికి వెళ్లకుండా వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన అన్నారు.

# నేడు పురప్రజలకు ఆహ్వానం..




పొన్నూరు **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** పొన్నూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నేడు ఉదయం 10. గంటలకు గాంధీ జయంతి వేడుకలు నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. అనంతరం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ముగింపు వేడుకలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో వివిధ సహాయ పనులు మరియు సానిటేషన్ నిర్వహణలో పాల్గొన్న పబ్లిక్ హెల్త్ పర్యవేక్షణ కార్మికులకు రెండు జతల బట్టలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. పొన్నూరు పుర ప్రజలు పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు కోరారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తులు



రేపల్లె **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** ఈనెల2 నుండి ఈ నెల 9వ తేదీ వరకు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఆర్.దివాకర్ తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.ఈనెల 11వ తేదీన కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా షాపులు నిర్ణయిస్తామన్నారు. రేపల్లె మున్సిపాలిటీలో 3 షాపులు, చెరుకుపల్లి మండలంలో 5 షాపులు, నగరం మండలంలో 3 షాపులు, నిజాంపట్నం మండలంలో 4 షాపులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# వీర పాండ్య కట్ట బ్రాహ్మణ విగ్రహావిష్కరణ చేసిన నీల మధు



పటాన్చెరు నియోజకవర్గం, **(అక్టోబర్ 01 జనం రిపోర్టర్) :** బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన యోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన... ఆ మహనీయుడు ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తి,నీలం మధు ముదిరాజ్.. వేములవాడ నియోజికవర్గం కథలాపూర్ మండలం తుర్తి గ్రామంలో ఘనంగా వీరపాండ్య కట్ట బ్రాహ్మణ విగ్రహావిష్కరణ.. వల మరియు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు 17వ శతాబ్దంలోనే బ్రిటిష్ పాలకుల అరాచకాలను ఎదిరించి వారి నియంతృత్వం పై కత్తి దూసిన మహా యోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం తుర్తి గ్రామంలో ముదిరాజ్ యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీరపాండ్య కట్ట బ్రహ్మన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధుకు నిర్వాహకులు చాపల వల మరియు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం విగ్రహావిష్కరణలో పాల్గొన్న నీలం మధు మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అరాచకాలను పన్నువసులను ఎదిరించి కథనరంగంలోకి దూకి పోరాడిన మహావీరుడు వీరపాండ్య కట్ట బ్రహ్మన అని కొనియాడారు. మొదటి ఇంగ్లీష్ సైన్యాధిపతి అలాన్ దొర పెద్ద సైన్యంతో కోటపై యుద్ధానికి వస్తే వారిని తరిమి కొట్టి ఓడించిన ఘనత వీర పాండ్యన్ సొంతమన్నారు. అలాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ఆ వీరుడు ధైర్యసహసాలను పునికి పుచ్చుకొని నేటితరం యువత ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ నాయకులు పిట్టల వంశీ, నేమురి నరేష్, కథలాపూర్ ముదిరాజ్ మండల అధ్యక్షులు నర్సయ్యపల్లి మధు,మాజీ సర్పంచ్ కొలకాని శేఖర్, మక్కం గంగుబుమయ్య, ఆంజనేయులు,మక్కం భాస్కర్,పిసారి సురేష్,లక్ష్మణ్, రాజేష్,మునిరాజ్, యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com